RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 227 శనివారం, ఆగస్టు 29, 2026 , పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

### రేవంత్ రెడ్డి నివాసానికి

# మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, ఆగస్టు 28: సీఎం రేవంత్ రెడ్డితో మంత్రి కొండా సురేఖ భేటీ అయ్యారు. రక్షా బంధన్ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆమె రాఖీ కట్టారు. ఆ తర్వాత ఆమె తన కూతురు సు స్మిత వ్యాఖ్యలపై ప్రత్యేకంగా చర్చిం చినట్టు తెలుస్తోంది.పరకాల ఎపిసోడ్ తరు వాత మొదటిసారి సీఎం నివాసానికి వెళ్లారు సురేఖ. దీంతో ఈ భేటీపై రాజకీయ వర్గాల చర్చలు జోరందుకున్నాయి. కొన్ని రోజు లుగా మౌనంగా ఉన్న సురేఖ.. ఏం మాట్లాడుతారో అనే ఆసక్తి నెలకొంది. రేవంత్ రెడ్డి లండన్ నుంచి వచ్చాక ఆయనతో చర్చిస్తానని ఆమె గతంలో చెప్పారు. అయితే.. ఈ చర్చ వివాదం సద్దుమణిగేలా



చేస్తుందా లేదా సురేఖ రాజీనామాకు దారి తీస్తుందా.? అని పొలి టికల్ సర్కిల్స్‌లో ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

కొండా సురేఖ కుమార్తె సుస్మిత సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాన్ని రేపిన సంగతి తెలిసిందే. కుమార్తె మాటలను ఖండించనందుకు సురేఖపై వేటు వేయాలని క్రమశిక్షణ కమిటీ రిపోర్ట్ కూడా ఇచ్చింది. అప్పుడే సురేఖ తన పదవికి రాజీనామా చేస్తారనే ప్రచారం సాగింది.

అయితే ఈ భేటీ తరువాత ఈ వివాదంపై ఓ క్లారిటీ రానుంది.

### డీలిమిటేషన్ బిల్లు పై

# కేంద్రం బిగ్ ప్లాన్



న్యూఢిల్లీ : జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మోదీ 4.0 లక్ష్యంగా కీలక అడుగులు పడుతున్నాయి. కొత్త వ్యూ హాలు సిద్ధం చేస్తున్నారు. సమీక రణాలు వేగంగా మారుతున్న వేళ.. విపక్షాలు అలర్ట్ అవు తున్నాయి. మహిళా రిజర్వేషన్లు.. డీలిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం కేంద్రంలోని ముఖ్య నేతలు కీలక మంత్రాంగం కొనసాగిస్తున్నారు. మరోసారి బిల్లు ప్రవేశ పెట్టటం ఆమోదం కోసం కసరత్తు జరుగుతోంది. ఇందుకు ముహూర్తం దాదాపు ఖరారైంది.కేంద్రం మరోసారి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్ల అంశం పైన కీలక మంత్రాంగం సాగిస్తోంది. ఇటీవల ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను ప్రభుత్వం ఇంకా అధికారికంగా ముగించకపోవడం (ప్రోరోగ్ చేయకపోవడం) వెనుక భారీ వ్యూహం కనిపిస్తోంది. డీలిమిటేషన్‌పై ప్రభుత్వానికి ఉన్న ప్రణాళిలను ప్రతిపక్షాలతో పంచుకోవాలని, మరో 25 ఏళ్లపాటు లోక్‌సభ సీట్లను పెంచవద్దని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు.

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు 'సర్' నోటీసు..

# కారణమిదే..!



హైదరాబాద్, ఆగస్టు 28: తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అధికారులు నోటీసులు ఇచ్చారు. సర్ ఫామ్‌లో మంత్రి తండ్రి పేరు తప్పుగా పడడంతో బీఎల్వో ఆయనకు నోటీసులు పంపారు. ఓటరు జాబితాలో తండ్రి పేరు సవరణకు తగిన పత్రాలను సమర్పించాలని బీఎల్వో కోరారు.ప్రపంచ పటాలు పరిశీలించండి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుక్రవారం 'సర్' అధికారులు నోటీసులు ఇచ్చారు. ఓటరు జాబితాలో మంత్రి తండ్రి పేరు తప్పుగా పడినందున సవరణకు అవసరమైన పత్రాలు సమర్పించాలని బీఎల్‌వో ఆ నోటీసుల్లో తెలిపారు అనంతరం.. మంత్రి తన తండ్రి పేరు సవరణకు అవసరమైన పత్రాలను అందజేశారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే అయిన పొన్నం ప్రభాకర్ తండ్రి పేరు పొన్నంద సత్తయ్య గౌడ్. ఆయనను పొన్నం సత్తయ్య అని కూడా పిలిచేవారు.

# హైదరాబాద్‌లో దొరికిన నకిలీ వైద్యులు

హైదరాబాద్ : వైద్య చికిత్స పేరుతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే నకిలీ వైద్యుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలను హెచ్చరించారు. వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రి లేదా క్లినిక్‌కు వెళ్లినప్పుడు రిసెప్షన్ వద్ద జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రదర్శించారో లేదో తనిఖీ చేయాలని ఆయన పేర్కొన్నారు. వైద్యుల పేర్లు వారి విద్యార్హతలు, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ కేటాయించిన రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా బోర్డుపై లేదా కనిపించేలా ప్రదర్శించాలని ఆయన నొక్కి చెప్పారు.ఒకవేళ వైద్యుని అర్హతల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే, వెంటనే వెబ్‌సైట్‌ను సందర్శించి, అందులోని సెర్చ్ టూల్‌లో వైద్యుని పేరు లేదా రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేసి వివరాలను సరిచూసుకోవాలని ఆయన సూచించారు. ఒకవేళ వెబ్‌సైట్‌లో వివరాలు కనిపించకపోతే ఆ వ్యక్తిని నకిలీ వైద్యునిగా గుర్తించాలని ఆయన తెలిపారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో హైదరాబాద్ పోలీసుల నిబద్ధత ను పునరుద్ఘాటిస్తూ, " కార్యక్రమం ద్వారా కల్తీ ఆహారంపై ఇప్పటికే



కఠిన చర్యలు తీసుకుం టున్నామని ఆయన గుర్తుచేశారు. నకిలీ వైద్యుల పై నిఘా పెంచామని, ఇటీవల అటువంటి 12 మందిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు.ఎక్కడైనా నకిలీ వైద్యులు ఉన్నట్లు సమాచారం తెలిస్తే, దయచేసి 112 నంబర్‌కు లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సీపీ సజ్జనార్ తెలిపారు. అమాయకుల ప్రాణాలను కాపాడటంలో సహకరించాలని పేర్కొన్నారు. నకిలీ వైద్యులపై పోలీసుల నిఘా కొనసాగు తూనే ఉంటుందని చెప్పారు.దొరికిన నకిలీ వైద్యులు : హైదరాబాద్?లో కొందరు క్లినిక్ నిర్వాహకులు వైద్యులుగా మొదలై, 'నకిలీ వైద్యులు'గా మారిపోయారు. ఈ నకిలీ వైద్యుల కార్యకలాపాలపై పక్కా సమాచారం అందడంతో హైదరాబాద్ నగర పోలీస్ టాస్క్ ఫోర్స్ రంగంలోకి దిగింది. వారు జూబ్లీ హిల్స్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఒకేసారి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ ప్రత్యేక ఆపరేషన్ లో పోలీసులు 11 మంది నకిలీ వైద్యులను, ఒక మెడికల్ షాపు యజమానిని అరెస్టు చేశారు. మధురానగర్, జూబ్లీ హిల్స్, హిమాయ త్‌నగర్, బోరబండ, రామ్‌గోపాల్‌పే ట్, డోమల్ గూడ, చిల్కలగూడ, ఓయూ క్యాంపస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 11 కేసులు నమోదు చేయడంతో, ఈ మోసగాళ్లు నడుపుతున్న దందా బట్టబయలైంది.నకిలీ వైద్యులతో గాలిలో కలుస్తున్న ప్రాణాలు : నకిలీ వైద్యుల వల్ల ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయి. అంతేకాదు ప్రాణాలు గాలిలో కూడా కలిసి పోతున్నాయి.

### ఏపీలో ఫెయిలైన విధానం తెలంగాణలో ఎందుకు..

# రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు ఫైర్

హైదరాబాద్, ఆగస్టు 28: పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ, ఢిల్లీలో ఇలాంటి విధానాలు విఫలం కావడంతో వెనక్కి తీసుకున్నారని గుర్తు చేసిన హరీష్ రావు.. అక్కడ ఫెయిలైన విధానాన్ని తెలంగాణలో ఎందుకు అమలు చేస్తున్నారని నిల దీశారు. వరంగల్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల విలీనం అంశం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. స్కిల్ యూనివర్సిటీలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను విలీనం చేయడాన్ని వ్యతిరే కిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే జీవో 97ను



రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్‌లో ఆందోళన చేస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేసి సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన హరీష్ రావు.. తమ భవిష్యత్తును కాపాడాలని విద్యా ర్థులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే వారి గొంతు ఎం దుకు నొక్కుతున్నారని ప్రశ్నించారు. విద్యార్థులు ఏమైనా టెర్ర రిస్టులా అని రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల భవిష్యత్తులో ప్రైవేటీకరణకు అవకాశం ఏర్పడి.. ఫీజులు భారీగా పెరిగే ప్రమాదం ఉందని హరీశ్‌రావు ఆరోపి ంచారు. ప్రస్తుతం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తక్కువ ఫీజులతో పాలిటెక్నిక్ చదువుకుంటున్నారని చెప్పారు. ఫీజులు పెరిగితే ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు.ఇలాంటి సినిమాలు పిల్లలు చూస్తే ఏమైనా ఉందా? 'టాక్సిక్' సినిమాపై అన్నామలై తీవ్ర విమ ర్శలు.. యష్ కౌంటర్‌మైనింగ్ ఏడీ ఆస్తులు రూ.100 కోట్లు.. డ్రైవర్ చేత లంచాలు, కుమార్తె అకౌంట్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పరకాల వివాదం తర్వాత ఆసక్తికర పరిణామంఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ పరిస్థితుల గురించి హ రీశ్‌రావు ప్రస్తావించారు. అక్కడ ఇలాంటి గుర్తు చేశారు.

### కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై

# బీఆర్ఎస్ 'పోరుబాట'



హైదరాబాద్, ఆగస్టు 28: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై పోరు బాటకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు నిచ్చా రు. ఈరోజు(శుక్రవారం) పార్టీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహి ంచిన మాజీ మంత్రి.. నేతలకు దిశానిర్దేశం చేశారు. సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు కాంగ్రెస్ మోసాలు చేసిందంటూ బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధమై ంది. వారం రోజుల పాటు వినూత్న నిరసన కార్యక్రమాలను చేపట్టాలని, 420 హామీల అమలు వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. వెయ్యి రోజులైనా నెరవేరని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని, కాంగ్రెస్ హామీల వైఫల్యం, అవినీతిపై పోరాడాలని టెలికాన్ఫరెన్స్‌లో నేతలకు కేటీఆర్ నిర్దేశం చేశారు. సెప్టెంబర్1న తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్‌తో బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లనుంది.

# " లక్షల మందికి నష్టం చేస్తారా ?"

### ఉపఎన్నికలపై మద్రాస్ హైకోర్టుకు విజయ్ ప్రశ్న..!



తమిళనాడులో గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత వివిధ కారణాలతో ఖాళీ అయిన ఐదు శాసన సభ స్థానాల్లో ఉప ఎన్నికల నిర్వహణ వ్యవ హారం మద్రాస్ హైకోర్టులో మరోసారి ప్రస్తావ-నకు వచ్చింది. ఈ ఐదు స్థానాల్లో ఎన్నికలు నిర్వహించాల్సిందేనని విజయ్ సర్కార్ పట్టుబడుతుంటే.. హైకోర్టు, ఈసీ మాత్రం ఆసక్తిచూపడం లేదు. ఈ నేపథ్యంలో మద్రాస్ హైకోర్టులో దాఖలైన పిటిషన్ పై విచారణ సందర్భంగా ఇవాళ ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి.

రాష్ట్రంలో విజయ్ రాజీనామాతో ఖాళీ అయిన తిరుచ్చి ఈస్ట్ స్థానంతో పాటు పెరుందురై, అంబసముద్రం, విరాలిమలై, కరూర్ సీట్లలో జూలై 10న ఉప ఎన్నికల నిర్వహణకు ఈసీ సిద్ధం కాగా.. వీటిలో దాఖలైన ఎన్నికల పిటిషన్లు పెండింగ్ లో ఉన్నాయనే కారణంతో.. మద్రాస్ హైకోర్టు వాటికి జూలై 31 వరకూ బ్రేక్ వేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వును తదనంతరం సెప్టెంబర్ 8 వరకు పొడిగించారు. ఈలోగా సదరు నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల పిటిషన్లపై కోర్టు తుది నిర్ణయం వెలువడే వరకు అక్కడ ఉప ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం లేదని ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. తాజాగా ఈ కేసులో ప్రతివాదిగా ఉన్న సీఎం విజయ్ .. కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశారు.

# కాలుష్యంపై పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు..

## డిప్యూటీ సీఎం ఆదేశాలతో రంగంలోకి అధికారులు

అనకాపల్లి జిల్లా: కృష్ణంపాలెం గ్రామస్థుల ఫిర్యాదుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ సంస్థ కారణంగా కాలుష్యం ఎదురవుతోందని గ్రామస్థులు సోషల్ మీడియా ద్వారా పవన్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై స్పందించిన డిప్యూటీ సీఎం.. అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు.. ఆ పరిశ్రమలో తనిఖీలు నిర్వహించారు. కాలుష్య నియంత్రణ పరికరాలు, చిమ్నీ ఏర్పాటు చేసిన తర్వాతే కమిషనింగ్ ప్రారంభించాలని అధికారులు.. పరిశ్రమ వర్గాలకు తేల్చి చెప్పారు.అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి మండలం కృష్ణంపాలెం గ్రామస్థుల ఫిర్యాదుపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రియాక్ట్ అయ్యారు. బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ సంస్థ కార్యకలాపాల కారణంగా తమ గ్రామంలో తీవ్రమైన కాలుష్య సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు సోషల్ మీడియా వేదికగా తమ మొరపెట్టుకున్నారు. ఇది కాస్తా పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించారు.



బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ పరిశ్రమలో తనిఖీలు నిర్వహించాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ సంస్థలో తనిఖీలు చేపట్టారు. పరిశ్రమలో యంత్ర పరికరాల ట్రయల్ రన్ సందర్భంగా కలప వ్యర్థాలను ఇంధనంగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రక్రియలో బాయిలర్ నుంచి వెలువడుతున్న కాలుష్య వాయువులు అత్యవసర ద్వారం ద్వారా సమీపంలోని గ్రామాల వైపు వ్యాపిస్తున్నట్లు పీసీబీ అధికారుల పరిశీలనలో తేలింది.

ఇలాంటి సినిమాలు పిల్లలు చూస్తే ఏమైనా ఉందా? 'టాక్సిక్' సినిమాపై అన్నామలై తీవ్ర విమర్శలు.. యష్ కౌంటర్

బాయిలర్ నుంచి వెలువడే ఉద్గారాలను నియంత్రించేందుకు నిబంధనల ప్రకారం మల్టీసైక్లోన్ డస్ట్ కలెక్టర్ అనే వాయు కాలుష్య నియంత్రణ పరికరాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీన్ని బాయిలర్ పొగ గొట్టానికి అనుసంధానం చేసి.. శుద్ధి చేసిన ఉద్గారాలను తగిన ఎత్తు కలిగిన చిమ్నీ ద్వారా బయటకు పంపాల్సి ఉంటుంది. అయితే యంత్రాల ప్రీ కమిషనింగ్ ప్రక్రియలో బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ సంస్థ ఈ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించడం లేదని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు గుర్తించారు.దీంతో కాలుష్య నియంత్రణ పరికరాలను ఏర్పాటు చేసిన తర్వాతే పరిశ్రమ కార్యకలాపాలను కొనసాగించాలని సంస్థ సూచించారు.

శనివారం,
ఆగస్టు 29, 2026

తెలంగాణ డైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక



# వికారాబాద్ కొత్తగాడిలో దొంగల హల్ చల్..

**- ఇద్దరిని పట్టుకుని పోలీసులకు అప్పగించిన స్థానికులు**

**- ముఠాలో ఇద్దరు మైనర్లు.. పరారైన ముగ్గురు నిందితుల కోసం గాలింపు**



?వికారాబాద్, ఆగస్టు 29 ( తెలంగాణ డైలి న్యూస్ ) : వికారాబాద్ పరిధిలోని కొత్తగాడి గ్రామంలో గుర్తుతెలియని దొంగల ముఠా కలకలం సృష్టించింది. ఒకేసారి రెండు ద్విచక్ర వాహనాలను దొంగిలించి పరారవుతున్న దొంగలను స్థానికులు చాకచక్యంగా వెంబడించి పట్టుకు న్నారు. ఐదుగురు సభ్యులు గల ఈ ముఠాలోని ఇద్దరిని గ్రామస్తులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో అప్పగిం చారు. గ్రామంలోకి ప్రవేశించిన ఐదుగురు దొంగల ముఠా రెండు బైకులను దొంగిలించి వేగంగా వెళ్తుండగా స్థానికులు గమనించారు. వెంటనే అప్రమత్తమైన గ్రామస్తులు వారిని వెంబడించారు. ఈ క్రమంలో ఇద్దరు దొంగలు స్థానికులకు చిక్కగా, మిగతా ముగ్గురు చీకటిని ఆసరాగా చేసుకుని అక్కడి నుంచి తప్పించుకుని పరారయ్యారు. దొరికిన ఇద్దరిని గ్రామస్తులు నేరుగా వికారాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి పోలీసులకు అప్పగించారు. ?ముఠాలో ఇద్దరు మైనర్లు.. వికారాబాద్‌పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం దొంగతనానికి పాల్పడ్డ ఐదుగురిలో ఇద్దరు మైనర్లు ఉన్నట్లు తేలింది. ఈ ముఠాలో నలుగురు ప్రధాన నిందితులుగా వ్యవహరించగా, వారిలో స్వామి, లక్ష్మీలతో పాటు మరొకరు హైదరాబాద్‌లోని మియాపూర్ ప్రాంతానికి చెంది నవారిగా గుర్తించారు. కాగా, మరొక నిందితుడు వికారాబాద్‌కు చెందిన శివగా స్థానికులు తెలిపారు. స్థానిక వ్యక్తే ఇతర ప్రాంతాల వారితో కలిసి ఈ ముఠాను నడుపుతుండటం గమనార్హం. ?కొత్తగాడి ప్రాంతంలో తరచూ దొంగతనాలు జరుగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ ఘటనపై వికారాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, పరారైన మిగతా ముగ్గురు నిందితుల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

**– ప్రజలకు 'తెలంగాణ డైలి న్యూస్ ' జాగ్రత్త సూచనలు..**

రాత్రి వేళల్లో వాహనాలను ఇంటి బయట రోడ్లపై వదలకుండా సురక్షితమైన ప్రాంతాల్లో నిలిపివేసి, డబుల్ లాక్ వేసుకోవాలి. గ్రామాల్లో లేదా కాలనీల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. రాత్రి సమయాల్లో ఇళ్ల తలుపులు, ప్రధాన గేట్లకు సరైన తాళాలు వేసుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యమైన వీధులు, ఇళ్ల ఆవరణల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాల నివారణకు దోహదపడుతుంది.

# బహుజన్ ముక్తి పార్టీ 6వ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



దోమ, ఆగస్టు 29 ( తెలంగాణ డైలి న్యూస్ ) : ఈ నెల 30వ తేదీన పరిగిలో నిర్వహించనున్న బహుజన్ ముక్తి పార్టీ (బీఎంపీ) తెలంగాణ 6వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను శుక్రవారం రోజున దోమ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, పరిగి పోటీ చేసిన ఎమ్మెల్యే పాత్లావత్ గట్ట్యా నాయక్ మాట్లాడారు. ?పరిగి నియోజక వర్గంలోని కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆగస్టు 30 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ మహాసభలు జరుగుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా, వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ బహుజన సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ?రాబోయే జనాభా లెక్కల్లో ఓబీసీల ప్రత్యేక కాలమ్‌ను చేర్చాలని, ఈవీఎం విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎమ్ఎస్‌పీ) చట్టం అమలు చేయాలని, దేశంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే ప్రధాన డిమాండ్లపై ఈ సభలో సుదీర్ఘంగా చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. ?ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరినాయక్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, చేవెళ్ల పార్లమెంట్ పోటీ చేసిన అభ్యర్థి గోవింద్ నాయక్, దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, ఓబీసీ మోర్చా నాయకులు చెర్క సత్తయ్య, పార్టీ మండల నాయకులు మూడవత్ రవీందర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజులు.. లెక్కలేని అబద్ధాలు

**- ఉచిత బస్సు తప్ప ఊడపొడిచింది ఏమీ లేదు**

**- ఆరు గ్యారంటీలు అట్టర్ ఫ్లాప్..**

**- సెప్టెంబర్ 2న కాంగ్రెస్ పాపాల పుట్ట పగలగొడతాం..**

**- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



పరిగి, ఆగస్టు 29 ( తెలంగాణ డైలి న్యూస్ ) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి కావస్తున్నా, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఒరిగింది శూన్యమని, ఈ పాలనలో ప్రజలకు తీవ్ర నిరాశ, మోసమే మిగిలాయని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆరోపించారు. నియోజకవర్గంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ?ఆరు గ్యారంటీల పేరుతో ఆర్భాటం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, ఈ 1000 రోజుల కాలంలో చెప్పుకోవడానికి ఒక్క ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం తప్ప మరొక పని చేయలేదని ఆయన గేలి చేశారు. ఆరు గ్యారంటీల్లోని ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ?మహాలక్ష్మి పథకం ఊసే ఎత్తడం లేదని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల వేళ హామీలిచ్చారని మహేష్ రెడ్డి గుర్తుచేశారు. అయితే తులం బంగారం ఇవ్వడం దేవుడెరుగు, కనీసం అర్హులైన పేదింటి ఆడపడుచులకు ఆర్థిక సాయం కూడా సకాలంలో అందడం లేదని మండిపడ్డారు. వివాహాలు జరిగి, ఏళ్లు గడిచి పిల్లలు పుట్టిన తర్వాత చెక్కులు ఇస్తున్నారంటే ఈ ప్రభుత్వ నిర్వహణా లోపం, చేతగానితనం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని ధ్వజమెత్తారు. గతంలో దిగ్విజయంగా అమలైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రక రకాల కారణాలతో నిలిపివేసి పేదల పొట్ట కొడుతోందని ఆరోపించారు.

**– కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ బంద్..**

మహాలక్ష్మి పథకం అమలు కాకపోగా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల్లో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు తులం బంగారం దేవుడెరుగు... అసలు చెక్కులే ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. ఆడపిల్లకు పెళ్లై, పిల్లలు పుట్టిన తర్వాత కూడా కళ్యాణ లక్ష్మి చెక్కులు అందకపోవడం ఈ ప్రభుత్వ చేతకానితనానికి, నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఒక విధంగా ఈ పథకాలను పూర్తిగా బంద్ చేశారని ఆరోపించారు.

**– అరకొరగా రైతు భరోసా..**

?రైతాంగాన్ని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా దగా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా కింద ఎకరానికి 15,000 రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి, ఇప్పుడు ఆ మొత్తాన్ని 12,000 రూపాయలకు కుదించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అరకొర సాయం కూడా కొందరికే ఇస్తూ, మెజారిటీ రైతులకు ఎగ్గొడుతున్నారని విమర్శించారు. ప్రతి రైతుకు అర్హతతో సంబంధం లేకుండా సాయం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని పేర్కొన్నారు.

**– అబద్ధాల ప్రచారాలతో బురిడీ..**

కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన అబద్ధాలు, చేసిన మోసాలపై ఏకంగా ఒక పెద్ద పుస్తకమే రాయవచ్చని మహేష్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఏ ప్రభుత్వ పాలనలో రైతన్నలు సంతోషంగా ఉన్నారో, ఎవరి పాలనలో ఆడపడుచులకు సరైన సమయంలో పథకాలు అందాయో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. ?కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, అబద్ధపు హామీలపై ఏకంగా ఒక పుస్తకమే ప్రచురించవచ్చని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నీరుగారుస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేసిన తీరు ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైందన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ హయాంలోనే రైతన్నలు ధైర్యంగా, సంతోషంగా ఉన్నారని, సమయానికి కళ్యాణ లక్ష్మి సాయం అందుకోవడంతో ఆడపడుచులు ఆనందంగా ఉన్నారని స్పష్టం చేశారు.

**– సెప్టెంబర్ 2న కాంగ్రెస్ వైఫల్యాలపై బిఆర్ఎస్ ప్రజా పోరాటం**

ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు సెప్టెంబర్ 2వ తేదీన కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి చేస్తున్ అవినీతి, అక్రమాలు, అబ ద్ధపు ప్రచారాలను ప్రజలకు వివరించేలా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో బీఆర్ఎస్ నాయ కులు, , కార్యకర్తలు కదిలివచ్చి సెప్టెంబర్ 2న చేపడుతున్న ప్రజా చైతన్య నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మహేష్ రెడ్డి కోరారు.

# మున్సిపాలిటీలో ముమ్మరంగా ఓటర్ల జాబితా సవరణ

**- రికార్డులు లేని ఓటర్లకు వెంటనే అంతర్జాలంలో మార్పులు**

**- పాల్గొన్న బూత్ స్థాయి అధికారులు, పురపాలక అధికారులు**




పరిగి, ఆగస్టు 29 ( తెలంగాణ డైలి న్యూస్ ) : పరిగి పురపాలక సంఘం పరిధిలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా వివరాలు నమోదు కాని వారికి సంబంధించిన ప్రత్యేక దరఖాస్తుల పరిశీలన శుక్రవారం ముమ్మరంగా సాగింది. పురపాలక సంఘ కమిషనర్ మల్లేష్, సహాయక ఓటర్ల నమోదు అధికారి ఆధ్వర్యంలో స్థానిక పురపాలక కార్యాలయంలో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటర్ల జాబితాలో వివరాల నమోదు లోపాలు ఉన్న ఓటర్లు, ప్రజలు తమ దరఖాస్తులు, ఆధార పత్రాలతో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయా పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయి వివరాల ఆధారంగా అక్కడికక్కడే అంతర్జాలంలో నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. ?ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షుడు, స్థానిక వార్డు ప్రతినిధులతో పాటు బూత్ స్థాయి అధికారులు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లేష్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయి అధికారుల సహాయంతో అర్హులైన ప్రతి ఒక్క ఓటరుకు జాబితా నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా నమోదు సమస్యలు ఉన్నవారంతా తమ వివరాలను పురపాలక కార్యాలయంలో సరిచేసుకోవాలని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 22ఏ నిషేధిత జాబితా నుంచి జిల్లా భూములను తక్షణమే తొలగించాలి.

**- వికారాబాద్ బీజేపీ నేతల డిమాండ్**



వికారాబాద్, ఆగస్టు 29 ( తెలంగాణ డైలి న్యూస్ ) : వికారాబాద్ జిల్లాలోని రైతులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న 22ఏ నిషేధిత భూముల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, ఆ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు రమేష్ వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా లో ఏళ్ల తరబడిగా రైతులు సాగు చేసుకుంటున్న ప్రైవేటు పట్టా భూములను, ఇండ్ల స్థలాలను ప్రభుత్వం అక్రమంగా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిందని ఆరోపించారు. దీనివల్ల తమ అవసరాలకు భూములు అమ్ముకోలేక, బ్యాంకుల నుండి రుణాలు పొందలేక సామాన్య ప్రజలు, రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల వేలాది ఎకరాలు ఈ జాబితాలో చిక్కుకుపోయాయని, వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

– అప్పుల ఊబిలో తెలంగాణ – కేంద్ర సాయంతోనే విముక్తి..

ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం తీవ్రమైన అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న అలోచనా రహిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నభిన్నమైందన్నారు. ఈ అప్పుల సంక్షోభం నుండి తెలంగాణ బయటపడాలంటే కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం సహాయం అందిస్తేనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముందడుగు వేయా లన్నా, అప్పుల బాధల నుండి విముక్తి లభించాల న్నా వచ్చే ఎన్నిక ల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం అత్యంత ఆవశ్యకమని ఆయన ఉద్ఘాటించారు. ?ఈ పాత్రికే యుల సమావేశంలో వికారాబాద్ జిల్లాలోని వివిధ మండలాల నుండి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్సులో భారీ దోపిడీ.. బంగారం, వజ్రాభరణాలు మాయం

**హైదరాబాద్, ఆగస్టు 28 :** హైదరాబాద్ గచ్చిబౌలి పరిధిలో బస్సులో భారీ దోపిడీ జరిగింది. ప్రయాణికుడి బ్యాగ్‌లో భద్రపరిచిన బంగారు, వజ్రాభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. బ్యాగ్ జిప్‌ను తెరిచి లోపల ఉన్న నగలను దొంగిలించిన అనంతరం ఏమీ జరగనట్లు బ్యాగ్‌ను తిరిగి పక్కన పెట్టినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కొండాపూర్‌కు చెందిన మెకానికల్ ఇంజినీర్ సి. శ్రీధర్ బాబు తన భార్యతో కలిసి ఆల్విన్ ఎక్స్ రోడ్స్ నుంచి గుంటూరు ఎస్వీఎన్ కాలనీకి అమరావతి బస్సు నంబర్ – 4219లో ప్రయాణించారు. ఈ సమయంలో తమ వద్ద ఉన్న బ్యాగ్‌లో ప్లాస్టిక్ డబ్బాలో భద్రపరిచిన విలువైన ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు తెలిపారు. ఈ చోరీకి గురైన వాటిలో ఒక అన్‌కట్ డైమండ్ నెక్లెస్, ఒక బంగారు గాజు, ఒక బంగారు కమ్మ ఉన్నట్లు బాధితుడు పేర్కొన్నాడు. బస్సులో ప్రయాణిస్తున్న సమయంలోనే దొంగతనం జరిగినట్లు అతను అనుమానిస్తున్నారు. ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని ముఠా ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. తమ వెనుక సీట్లలో ప్రయాణించిన వాజిద్ (42), జబీద్ (28)పై శ్రీధర్ బాబు అనుమానం వ్యక్తం చేశాడు. తన బ్యాగ్‌లోని నగలు కనిపించకపోవడంతో బస్సులో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకుని పోలీసులకు వివరాలు అందించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బస్సు బుకింగ్ ఐడీ ఆధారంగా ప్రయాణికుల వివరాలు, వారి కదలికలను ట్రేస్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అలాగే బస్సు మార్గంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ అనుమానితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. విలువైన బంగారం, వజ్రాభరణాలు చోరీకి గురికావడంతో ఈ ఘటనపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నిందితులను గుర్తించి ఆభరణాలను రికవరీ చేసేందుకు దర్యాప్తు చేస్తున్నారు.

# రాఖీ రోజే దారుణం పండుగకు ఇంటికొచ్చిన యువకుడిని కొట్టి చంపేశారు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** రాఖీ పండుగ కోసం ఇంటికి వచ్చిన ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో.. మణుగూరు కాందర్(వీఖ) గ్రూప్‌లోని 30 మంది మూకుమ్మడిగా దాడి చేసి అతడిని పొట్టనబెట్టుకున్నారు. పండుగ పూట జరిగిన ఈ దుర్ఘటనలో శివ అనే ఇంటీరియర్ డిజైనర్ ప్రాణాలు కోల్పోయాడు. రాఖీ రోజునే చనిపోయిన తన సోదరుడికి కన్నీళ్లతో చివరి రాఖీ కట్టింది సోదరి.

హైదరాబాద్‌లో ఇంటీరియర్ డిజైనర్‌గా పనిచేస్తున్న శివ(28).. రాఖీ పండుగ సందర్భంగా సొంత గ్రామమైన మణుగూరుకు వచ్చాడు. తన వద్ద పనిచేసే సతీష్ అనే కార్మికుడి సోదరిని స్థానిక యువకులు కొందరు



వేధిస్తుండడంతో గతంలో ఆ గ్యాంగ్‌ను శివ హెచ్చరించాడు. ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న ఆ గ్యాంగ్.. శుక్రవారం మాట్లాడుదామని శివను ఏరియా స్టోర్ గ్రౌండ్స్‌కు పిలిచి.. పక్కా ప్లాన్‌తో హత్య చేసింది. గతంలో తమను హెచ్చరించిన శివను అంతమొందించాలని గ్యాంగ్ హెడ్ రమ్మీ, అతని అనుచరులు అతడి హత్యకు పథకం వేశారు. రాఖీ కోసం శుక్రవారం స్వగ్రామం వచ్చిన శివను.. మాట్లాడుతామని రియా స్పోర్ట్స్ గ్రౌండ్‌కు తీసుకెళ్లారు. కాసేపట్లోనే అక్కడికి మణుగూరు కాందర్ గ్రూప్‌లోని 30 మంది చేరుకొని శివపై మూకుమ్మడిగా దాడి చేశారు. పిడిగుద్దులు గుద్దుతూ విచక్షణారహితంగా ఎంకే గ్యాంగ్ దాడి చేయడంతో ఊపిరితిత్తులు పగిలిపోయి, పక్కటెముకలు విరిగిపోయి శివ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. శివను కాపాడేందుకు ప్రయత్నించిన ఉదయ్ కుమార్ అనే యువకుడికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. శివ హత్య కేసులో ఏడుగురిపై దీచీూ సెక్షన్ 182(2), 103(2), 115(2), 190తో పాటు ఇతర కేసు నమోదు చేసిన పోలీసులు పరారైన వారి కోసం గాలిస్తున్నారు. గ్రామంలో మణుగూరులో వీఖ గ్యాంగ్ నిత్యం అరాచకాలు చేస్తున్నా.. పోలీసులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. ఈ గ్రూప్ సభ్యులు ఊర్లో నిత్యం వివాదాలు సృష్టించి ప్రజలను కొడుతూ హింసిస్తారని, 80 మంది ఉండే ఈ గ్రూప్‌పై చర్యలు తీసుకోవాలని శివ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.


# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సర్ నోటీసు కారణమిదే



తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అధికారులు నోటీసులు ఇచ్చారు. సర్ ఫామ్‌లో మంత్రి తండ్రి పేరు తప్పుగా పడడంతో బీఎల్వో ఆయనకు నోటీసులు పంపారు. ఓటరు జాబితాలో తండ్రి పేరు సవరణకు తగిన పత్రాలను సమర్పించాలని బీఎల్వో కోరారు.ప్రపంచ మ్యాప్‌లు పరిశీలించడమంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుక్రవారం 'సర్' అధికారులు నోటీసులు ఇచ్చారు. ఓటరు జాబితాలో మంత్రి తండ్రి పేరు తప్పుగా పడినందున సవరణకు అవసరమైన పత్రాలు సమర్పించాలని బీఎల్‌వో ఆ నోటీసుల్లో తెలిపారు అనంతరం.. మంత్రి తన తండ్రి పేరు సవరణకు అవసరమైన పత్రాలను అందజేశారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే అయిన పొన్నం ప్రభాకర్ తండ్రి పేరు పొన్నం సత్తయ్య గౌడ్. ఆయనను పొన్నం సత్తయ్య అని కూడా పిలిచేవారు.

# 'రాఖీ స్పెషల్' పేరుతో దోపిడీ ఉదయం రూ౬౦ ఉన్న టికెట్ మధ్యాహ్నానికి ౮౦

**నాగర్‌కర్నూల్ :** రాఖీ పండుగ వేళ ఆర్టీసీ బస్సుల్లో చార్జీల పెంపుపై ప్రయాణికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'రాఖీ స్పెషల్' పేరుతో సర్వీసులు నడపడం సంతోషకరమే అయినా.. గా చార్జీల పెంచడం దారుణమని జనం వాపోతున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నానికే ఛార్జీపై రూ.20 అధికంగా వసూలు చేయ డాన్ని ప్రయాణికులు న్నారు. నాగర్‌కర్నూల్--మహబూబ్‌నగర్ పల్లె వెలుగు బస్సులో అకస్మాత్తుగా చార్జీల పెంపు అందుకు నిదర్శనం.స్థానిక ఈవెంట్ టిక్కెట్లను బుక్ చేయడర్‌రాఖీ పండుగ సందర్భంగా ప్రయాణికులను దోపిడీ చేస్తోంది ఆర్టీసీ. స్పెషల్ సర్వీస్‌లు ఏమోగానీ.. గంటల వ్యవధిలో ఛార్జిల పెంపుతో ఇదెక్కడి అన్యాయం అని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తు




న్నారు. పల్లె వెలుగు బస్సులో శుక్రవా రం ఉదయం రూ.60 ఉన్న చార్జీ.. రూ.80కి పెంచారు. ముందస్తు సమాచారం లేకుండా పండుగ రోజున చార్జీలు పెంచడంపై ప్రయాణికుల మండిపడ్డారు.మరోవైపు టికెట్ ధర రూ.60 అనుకొని బస్సెక్కిన హాస్టల్ విద్యార్థులు చార్జీలు సరిపోక ఇబ్బందులు పడ్డారు. కొంతమంది విద్యార్థులు అదనపు రూ.20 చెల్లించలేక మార్గమధ్యలోనే బస్సు దిగి నడుచుకుంటూ వెళ్లారు. 'పల్లె వెలుగు, ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు తగిలించి ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలు చేస్తున్నారం'టూ ప్రయాణికులు ఆర్టీసీ యాజమాన్యంపై

చార్జీల పెంపుపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. ఉదయం నుంచి మధ్యాహ్యానికే రూ.20 పెంచడంపై నాగంకర్నూల్ డిపోపై విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల డిమాండ్ చేశారు.

# కేసీఆర్‌కు రాఖీ కట్టిన మహిళా నేతలు



బీఆర్ఎస్ అధినేత కేసీఆంకు బీఆర్ఎస్ మహిళా నేతలు రాఖీలు కట్టారు. రాఖీ పండుగను పునస్కరించుకొని శుక్రవారం ఎర్రవల్లిలోని నివాసంలో గులాబీ అధినేతకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, తుల ఉమలు రాఖీలు కట్టారు. అనంతరం వారికి కానుకలు అందజేశారు కేసీఆర్. ఆపై ఉమ, సునీతలు ఆయన దీవెనలు తీసుకున్నారు. కేసీఆర్ శోభ దంపతులు ఉమ, సునీతను ఆశీర్వదించారు.

రాఖీ పండుగ సందర్భంగా ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి బీఆర్ఎస్ మహిళా నేతలు తరలివెళ్లారు. తమ అభిమాన నాయకుడు, పార్టీ అధినేత.. పెద్దన్నలాంటి కేసీఆర్‌కు తుల ఉమ, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతలు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా వారికి కానుకలు అందించిన కేసీఆర్ దంపతులు.. ఇద్దరినీ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

# నేరాలపై లోతైన విశ్లేషణతోనే కట్టడి పోలీసులు ప్రొఫెషనల్ స్టాండర్డ్స్ పాటించాలి డీజీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్:** నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులను ఆదేశించారు. నేరాల సమీక్షను కేవలం గణాంకాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానం, దర్యాప్తు తీరు, కేసుల పరిష్కారాన్ని లోతుగా విశ్లేషించాలని డీజీపీ సూచించారు. అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశంలో డీజీపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇటీవలి కాలంలో సీసీటీఎన్ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడం మూలంగా గతంలో 70--80 శాతంగా ఉన్న సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 96 శాతానికి చేరడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ సూచించారు.క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని అన్నారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించే అంశాలపై తక్షణమే




చర్యలు తీసుకోవాలన్నారు. నేరాల ధోరణిని ముందుగానే గుర్తించి, అవసరమైన చోట ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

**రాష్ట్రంలో 7.15% పెరిగిన నేరాలు**

రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య మూడేళ్లలో 7.15 శాతం పెరిగింది. 2023-24లో 2,65,377 కేసులు నమోదుకాగా.. 2025-26లో 2,84,363కు చేరాయి. లక్ష జనాభాకు నేరాల రేటు 481.58 నుంచి 491.59కి పెరిగింది. మాదకద్రవ్యాల కేసులు 2023-24లో 2,026 ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయి. మూడేళ్లలో 46.10 శాతం పెరుగుదల నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే తీవ్ర నేరాలు గణనీయంగా తగ్గాయి. 2024-25లో 7,019 కేసులు నమోదుకాగా.. 2025-26లో 6,294కు తగ్గాయి. ఏడాది వ్యవధిలో 10.33 శాతం తగ్గుదల నమోదైంది. లక్ష జనాభాకు నేరాల రేటు 11.21 నుంచి 10.88కు తగ్గింది. తీవ్ర నేరాలు తగ్గుతున్నప్పటికీ సాధారణ నేరాలు (నాన్-గ్రేవ్) మాత్రం పెరుగుతున్నాయి. 2023-24లో 2,59,201గా ఉన్న కేసులు 2025-26లో 2,78,069కు చేరాయి. మూడేళ్లలో 7.28 శాతం పెరుగుదల నమోదైంది. మెదక్, సంగారెడ్డి, నల్గొండ, నారాయణపేట జిల్లాల్లోనూ సాధారణ నేరాలు పెరిగాయి.

**మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా**

రాష్ట్రంలో నార్కోటిక్ కేసుల పెరుగుదల పోలీస్ శాఖకు ప్రధాన సవాలుగా మారుతోంది. 2023-24లో 2,026 కేసులు ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయి. లక్ష జనాభాకు నేరాల రేటు 3.68 నుంచి 5.12కు పెరిగింది. కమిషనరేట్లలో సైబరాబాద్‌లో 266 నుంచి 508కు చేరి 90.98 శాతం పెరుగుదల నమోదైంది. 2024-25లో 31,593గా ఉన్న మహిళలు, చిన్నారులపై నేరాలు 2025-26లో 31,108కు తగ్గాయి. ఏడాదిలో 1.54 శాతం క్షీణత నమోదైంది. అయితే 2023-24తో పోలిస్తే 3.81 శాతం ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలో ట్రాఫిక్ నేరాలు కూడా వరుసగా పెరుగుతున్నాయి. 2023-24లో 29,130 కేసులు ఉండగా.. 2025-26లో 31,891కు చేరాయి. మూడేళ్లలో 9.48 శాతం పెరిగాయి.

**సైబర్, ఆర్థిక నేరాల్లో ఊరట**

సైబర్ నేరాలు 2024-25తో పోలిస్తే 2025-26లో 13.29 శాతం తగ్గాయి. ఆర్థిక నేరాల్లోనూ 13.28 శాతం తగ్గుదల నమోదైంది.

ఈ రెండు విభాగాల్లో మూడేళ్ల కాలానికి తగ్గుదల కనిపించడం సానుకూల పరిణామంగా పోలీస్ శాఖ భావిస్తోంది. మొత్తంగా రాష్ట్ర నేరాల సరళిని పరిశీలిస్తే.. తీవ్ర నేరాలు, సైబర్, ఆర్థిక నేరాల్లో తగ్గుదల కనిపిస్తున్నప్పటికీ మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలు, సాధారణ నేరాలు, ట్రాఫిక్ నేరాల్లో పెరుగుదల నమోదైంది.

# ఆకస్మికంగా ఆసుపత్రి తనిఖీసెలవుపై వెళ్లిన వైద్య సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం




**గద్వాల :** ఎలాంటి సమాచారం లేకుండా వైద్య సిబ్బంది సెలవులపై వెళ్లడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.శుక్రవారం ఆలంపూర్ చౌరస్తాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు

ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పని చేస్తున్నప్పటికీ అనుకున్న స్థాయిలో రోగులు రాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇక్కడ సరైన వైద్య సేవలు అందించకుండా కర్నూల్‌కు,ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులను హెచ్చరించారు. ఆసుపత్రిలోని పలువురు రోగులను పలకరించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

ఆహారాన్ని మెనూ ప్రకారం అందజేయాలన్నారు.ల్యాబ్ ను తనిఖీ చేసి ప్రతిరోజు వివిధ రకాల పరీక్షలను పక్కాగా చేస్తూ రోగులకు రిపోర్టును సకాలంలో అందజేయాలని ఆదేశించారు.

# మాజీ మంత్రి హరీశ్‌రావు నివాసంలో రాఖీ పండుగ సందడి

**సిద్దిపేట:** రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాసంలో సందడి వాతావరణం నెలకొంది. అన్నా చెల్లెళ్ల బంధానికి ప్రతీకగా జరుపుకునే ఈ వేడుకలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అక్కాచెల్లెమ్మలు ఆత్మీయంగా రాఖీ కట్టారు. ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సోదరీమణుల ప్రేమ, ఆప్యాయత నాకు ఎప్పటికీ ప్రత్యేకం. తెలంగాణలో ప్రతి సోదరి సుఖసంతోషాలతో



ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక, ఇలాంటి పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు

# కార్మికుల సమస్యలపై యాజమాన్యం సానుకూలం

**గోదావరిఖని:** సింగరేణిలోని కార్మికుల సమస్యలపై యాజ మాన్యం స్పందించిందని, సమ్మె నోటీసులోని 24సమస్యలపై యాజమాన్యంతో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చలు సఫలమయ్యాయని గుర్తింపు సంఘం ఏఐటీ యూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ చెప్పారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 31 సమస్యలపై యాజ మాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వగా, అందులో 24 డిమాండ్లను యాజమాన్యం పరిష్క రించిందని, మిగిలిన డిమాండ్లపై త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో జూన్ 8న యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వగా పలు మార్లు చర్చల అనంతరం 24డిమాండ్లపై ఒప్పందం జరిగిందన్నారు. ఇందులో ప్రధా నంగా పెర్క్‌పై ఇన్‌కంటాక్స్ యాజమాన్యం భరించేందుకు అంగీకరించిందన్నారు. సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ.20లక్షలు, ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహిస్తామని చెప్పిందన్నారు. 2025-26 వాస్తవ లాభాలను ప్రకటించి దసరా పండుగకు కార్మికులకు లాభాల వాటా పంపిణీ చేస్తామని తెలిపిందన్నారు. ట్రాన్స్‌ఫర్‌లలో మూడు సంవత్సరాల నిబంధ నను తొలగించిందని, సీనియర్ మైనింగ్ స్టాఫ్‌కు ఓవర్‌మెన్ ప్రమోషన్లు ఇవ్వడానికి, మారుపేర్ల సమస్య పరిష్కారానికి కమిటీ వేయడానికి అంగీకరించిందన్నారు. హైదరా బాద్‌లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి సింగరేణి ఒప్పుకున్న దని, మెడికల్ అటెండెన్స్ రూల్స్‌లో మార్పులు చేసేందుకు, దిగిపోయిన కార్మికులకు వారం రోజుల చికిత్స కల్పించేందుకు, సింగరేణి విద్యా సంస్థల్లో సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టేందుకు యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. భద్రత సామాగ్రి సకాలంలో అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పిందని, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న బొగ్గుగని కార్మికులకు 9శాతం హెచ్‌ఆర్‌ఏను ఇస్తామని ఒప్పుకుందన్నారు. డిస్మిస్ కార్మికుల పెండింగ్ కేసుల పరిష్కారం, మైనింగ్ స్టాఫ్‌కు సుటబుల్ జాబ్, కాంట్రాక్టు కార్మికులందరికి ఈఎస్ఐ వైద్యం, డిపెండెంట్ ఉద్యోగాల పెండింగ్అంగీకరించిందన్నారు.

## ఏపీ గ్రీన్ సొసైటీ ఈసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు




**అమరావతి :** ఏపీ గ్రీన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా జనసేన ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు బాధ్యతలు స్వీకరించారు. ఏపీ గ్రీన్ సొసైటీ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌గా శుక్రవారం అధికారిక బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని అరణ్యభవన్‌లో జరిగిన కార్యక్రమంలో సతీమణి పద్మజ తో కలసి పాల్గొన్నారు.ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నాగబాబును పీసీసీఎఫ్ పి.వి.చల పతి రావు, అడిషనల్ పీసీసీఎఫ్ చీఫ్ రాహుల్ పాండే, అటవీశాఖ సలహాదారు మల్లికార్జున రావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, సీసీఎఫ్ గుంటూరు వై. శ్రీనివాసరెడ్డి, పీసీసీఎఫ్ విజిలెన్స్ రేవతి, సీసీఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏపీ గ్రీన్ బి.ఎన్.ఎన్. మూర్తి , పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ తదితర అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# స్వస్థలాలకు చేరుకున్న మత్స్యకారులు

## స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు

**అమరావతి :** సముద్రంలో గల్లంతైన ఏడుగురు మత్స్యకారులు 23 రోజుల తరువాత సురక్షితంగా స్వస్థలాలకు చేరుకున్నారు. వారికి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు (ఎమ్మెల్సీ రాజశేఖర్ , కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. తమవారిని చూసుకుని కుటుంబ సభ్యులు వారిని హత్తుకుని బోరున విలపించారు. వారు క్షేమంగా ఇంటికి చేరుకోవడంతో సంతోషం వ్యక్తం చేశారు.
ఈనెల 3న వేటకు అల్లవరం మండలం ఓడలరేవు నుంచి ఏడుగురు బోటులో చేపల వేటకు బయలు దేరారు. వారంతా ఈనెల 10వ తేదీని తిరిగి రావాల్సి ఉండగా అప్పటి నుంచి అధికారులకు , కుటుంబ సభ్యులకు సమాచారం అందకపోవడంతో గల్లంతైనట్లు కేసు నమోదు చేసి ఆచూకీ కోసం అన్ని



చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. గల్లంతైన మత్స్యకారుల కోసం గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేశాయి.
ఈ దశలో గత గురువారం ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్‌లో ని కోల్‌కత్తాలో సురక్షితంగా, ఆరోగ్యంగా ఉన్నారని రాష్ట్ర మత్స్యశాఖ అధికారులకు సమాచారం అందింది.
బోటు ఇంజిన్‌లో సమస్యలు తలెత్త డంతో తిరిగి రాలేకపోయామని, తెరచాప వేసుకుని పశ్చిమ బెంగాల్‌లోని శంకర్‌పూర్ జెట్టి వద్దకు చేరుకున్నామని బాధితులు తెలి పారు. గల్లంతైన మత్స్యకారుల జాడను తెలు సుకున్న కోనసీమ జిల్లా మత్స్యశాఖ అధికా రులు, పోలీసుల సహాయంతో కోల్‌కత్తా నుంచి తిరిగి క్షేమంగా వారి స్వస్థలాలైన ఓడ ల రేవుకు తీసుకోచ్చారు.

## రోజంతా బిజీబిజీ పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకం

**ఒంగోలు కార్పొరేషన్ :** ఒంగోలులో తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతమైంది. గురువారం ఒంగోలులోని పలు కార్యక్రమాలకు హాజరైన మంత్రి లోక్ట?షకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నేతృత్వంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించడం, అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రిగా తొలిసారిగా ఒంగోలు విచ్చేయడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపించింది. మంత్రి కాన్వాయ్ ముందు భారీ బైక్ రాలీ నిర్వహించడంతోపాటు, గజమాలు, బాణసంచాలు, పూలతో ఆయనకు స్వాగతం పలికారు. అలాగే కిమ్స్ వద్ద ఏర్పాటు చేసిన ఒంగోలు జాతి ఎద్దు భారీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి, అదే సమయంలో నగరానికి విశేష సేవలు అందించిన 20 మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించి, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామితోపాటు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్దన్, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తోపాటు పలువురు ఎమ్మెల్యేలు,



పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒంగోలులో జరిగిన కార్యక్రమాలలో మంత్రి లోకేష్ బిజీబిజీగా కనిపిస్తూ, ప్రతి ఒక్కరినీ ప్రేమతో పలకరిస్తూ,ప్రజలతో మమేకమయ్యారు.

**మహనీయుల సేవలు భావితరాలకు తెలియాలి**

మహనీయుల సేవలు భావితరాలకు తెలియజేయడమే లక్ష్యమని, వారి స్ఫూర్తితో నేటి తరం మరెన్నో సేవలు, విజయాలు సాధించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఒంగోలు మునిసిపాలిటీ 150 వేడుకల సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన 20 మంది విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ స్ఫూర్తిదాతల ఆలోచనలు నేటి యువతకు తెలియజేసేలా విగ్రహాలు ఏర్పాటు అభినందనీయమన్నారు. సామాజిక, సాంస్కృతిక, విద్యా, రాజకీయం, సాహిత్యం తదితర రంగాల్లో ప్రముఖులుగా నిలిచిన వారి విగ్రహాలన్నీ ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని కొనియాడారు.ప్రజలకు నిత్యం కనిపించేలా విగ్రహాలు ఏర్పాటు చేయడం వారి సేవలు, త్యాగాలు వారి ఆశయాలు ప్రజలకు చేరవవుతాయన్నారు. అనంతరం ఆయా రంగాలకు చెందిన ప్రముఖుల కుటుంబ సభ్యులను కలుసుకుని వారితో ఆత్మీయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రముఖల కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగి ఆనందంగా గడిపారు.

## నాన్న జాగ్రత్త బతకాలని ఉన్నా బతకలేకపోతున్నా
## గోదావరిలో దూకి దంపతుల ఆత్మహత్య

**పశ్చిమ గోదావరి:** ఏపీలో విషాదం చోటు చేసుకుంది. నాన్న జాగ్రత్త.. బతకాలని ఉన్నా బతకలేకపోతున్నాం అంటూ గోదావరిలో దూకి దంపతులు ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. దొడ్డ వెంకట సాయికృష్ణ, శిరీష దంపతులకు ఆరేళ్ల కిందట వివాహం కాగా వీరికి ఓ బాబు ఉన్నాడు. సాయి కృష్ణ హైదరా బాద్‌లో డ్రైవర్‌గా పనిచేసి అప్పులపాలై రెండు నెలల క్రితం భీమవరంలోని బంధువుల ఇంటికి వచ్చి అక్కడే ఉంటున్నారు. స్నేహితుడు తాకట్టు పెట్టమని ఇచ్చిన ఉంగరం విషయంలో ఎదురైన వేధింపుల వల్లే తాము బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు గోదావరిలో దూకే ముందు ఆడియో విడుదల చేశారు. బతకాలని ఉన్నా




బతకలేకపో తున్నామని, నాన్న జాగ్రత్త అంటూ ఆత్మహత్యకు ముందు ఆడియో విడుదల చేసి పశ్చిమ గోదావరి జిల్లాలో ని చించినాడ బ్రిడ్జి వద్ద మూడేళ్ల బాబును వదిలి గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రాఘవేంద్ర నమో నమ

**మంత్రాలయం:** శ్రీగురు రాఘవేంద్ర నమో నమః అంటూ వేలాది మంది భక్తులు రాఘవేంద్రస్వామి సన్నిధిలో తరించారు. రాఘవేంద్రస్వామి 355వ సప్తరాత్రోత్సవాల్లో రెండో రోజు శుక్రవారం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆధ్వర్యంలో మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. మూలరాములకు కనకాభిషేకం చేసిన దృశ్యం భక్తులను కనువిందు చేసింది. ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు రజిత గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఉత్సవమూర్తిని ఊంజల సేవలో ఊగిస్తూ పీఠాధిపతి శాఖోత్సవం చేసి మహామంగళహారతులు ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో మఠం ప్రాంగణం కిక్కిరిసింది. బృందావనాన్ని బంగారు, వెండి, పట్టు వస్త్రాలు, గులాబి ప్రత్యేక పుష్పాలతో శోభాయానుమానంగా అలంకరించారు. పరిమళ పుష్కరిణిలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు తెప్పోత్సవంలో విహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విధ్వాన రాజా ఎస్ గిరిరాజాచార్, సుజయీంద్రాచార్, గౌతమాచార్, ఆనంద తీర్థాచార్, ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కే



శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సురేష్ కోనాపూర్, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, శ్రీమఠం నార్త్ ఇండియా విచారణకర్త శ్రీనివాస కస్బే, కర్నాటక పీఆర్‌వో సంజీవ్ కులకర్ణి, రాజా పి అప్రమేయాచార్, కృష్ణ కౌసిక్, శ్రీపతిఆచార్, సూపరింటెండెంట్ అనంతపురాణిక్, రాఘవేంద్రావు, రవి కులకర్ణి, సీఆర్‌వోలు విజయేంద్రాచార్, బద్రినాథ్, జయతీర్థాచార్, ఏఈ బద్రినాథ్, ద్వారపాలక అనంత స్వామి, ప్రకాష్ ఆచార్, డీఎం ఆనందరావు, సెక్యూరిటీ ఇనచార్జి రమేష్ పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న నృత్యరూపకం:** ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు రాత్రి యోగీంద్ర కళా మండపంలో బెంగుళూరుకు చెందిన ప్రభాత ఆర్ట్స్ ఇంటర్‌నేషనల్ బృందం వారిచే 'రాయరిద్దారే' నాటక ప్రదర్శన భక్తులను అలరించింది. అదే విధంగా విశాఖపట్నంకు చెందిన డాక్టర్ శారద సుబ్రమణ్యనచే వాయిలీన వాయిద్యం, బెంగుళూరుకు చెందిన విద్వానలు రవీంద్ర, నిరంజన వారిచే దాసవాణి సాహిత్యం అలరించింది. కళాకారులకు పీఠాధిపతి శేషవస్త్రం, జ్ఞాపిక, నగదు, ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి సత్కరించి ఆశీర్వదించారు.


## స్థానిక ఎన్నికల్లోనూ వంద శాతం
## స్ట్రైక్ రేట్ లక్ష్యంగా పనిచేద్దాం నాదెండ్ల

**అమరావతి:** సార్వత్రిక ఎన్నికలలో మనమంతా కలిసి పని చేసి వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించామని.. అదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి పని చేయాలని పార్టీ శ్రేణులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాజధాని అమరావతిలో జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 2021 ఎన్నికల్లో వైసీపీ దాడులు, బెదిరింపులు తట్టుకుని పోటీ చేశారని గుర్తు చేశారు. అందుకే వారిని గౌరవిస్తూ ఈ రోజు సన్మానించుకున్నామని పేర్కొన్నారు. ఎన్డీయే లో మనం భాగస్వాములం అని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారికి ఆయన దిశానిర్దేశం చేశారు.
గ్రామ స్వరాజ్యం కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని మంత్రి నాదెండ్ల తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖలో అద్భుతమైన ఫలితాలు చూస్తున్నారని వివరించారు. కష్టపడి పని చేసే వారికి పార్టీలో గుర్తింపు తప్పకుండా ఉంటుందని అన్నారు. జనసేనకు నేడు ఇంత ప్రజాదరణ ఉందంటే ప్రతి జన సైనికుడి కష్టంతోపాటు పోరాట స్ఫూర్తి కూడా కారణమని పేర్కొన్నారు. జిల్లాల వారీగా పట్టు



ఉన్న ప్రాంతాలపై దృష్టి పెడుతున్నామన్నారు. అన్ని విధాలా అధ్యయనం చేసి జనసేనకు బలం ఉన్న ప్రాంతాలను గుర్తిస్తామని చెప్పారు.యువత, మహిళలకే మన పార్టీ తొలి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలపై అవగాహన ఉండాలని వారికి సూచించారు. పార్టీ కోసం ధైర్యంగా నిలబడిన వారికి అవకాశాలు ఉంటాయని చెప్పారు. 2021లో సామాన్య ప్రజలే అభ్యర్థులుగా నిలబడ్డారని అన్నారు. పార్టీని కించపరిచే వాళ్లకు ఈ ఎన్నికలలో మనమేంటో చూపాలని పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు. నిలబడిన ప్రతిచోటా విజయమే లక్ష్యంగా పని చేయాలని వారికి సూచించారు. కూటమి విజయం కోసం ప్రధాన ఎన్నికలలో చాలా మంది త్యాగాలు చేశారని గుర్తు చేశారు. అటువంటి వారికి ఇప్పుడు సీట్లు ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రాజకీయాలలో చిన్న విషయాలపై కూడా అతిగా స్పందిస్తారని తెలిపారు.సోషల్ మీడియాను ఉపయోగించుకుని జనసేన పార్టీ బలోపేతం కోసం జెన్ జీ పని చేయాల్సి ఉందన్నారు. ఎవరో ఏదో వాగారని మనం వాటిపై స్పందించకుండా ఉండాలని సూచించారు. మనకు మీడియా లేదు.. సోషల్ మీడియానే మన బలమని పునరుద్ఘాటించారు. మనకు తక్కువ సమయం ఉంది, ఇప్పటి నుంచే అందరూ క్షేత్ర స్థాయిలో కష్టపడాలని స్పష్టం చేశారు. సెప్టెంబరు రెండో తేదీ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజని.. ఈ సందర్భంగా సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. యువతను ఈ ఎన్నికలలో భాగస్వామ్యం చేసేలా 175 నియోజకవర్గాల్లో ర్యాలీలు, సభలు నిర్వహిస్తామన్నారు. జనసేన పార్టీ యువజన సేన ఆవిర్భావ సభకు శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## మోస్ట్ వాంటెడ్ అంతరాష్ట్ర స్మగ్లర్స్ అరెస్ట్



**తిరుపతి:** శేషాచల అడవుల్లో ఎర్రచందనం అక్రమ రవాణాపై అధికారులు ఉక్కుపాదం మోపారు. 44 కేసుల్లో మోస్ట్ వాంటెడ్ అంతరాష్ట్ర స్మగ్లర్స్‌ను అధికారులు ఈరోజు అరెస్ట్ చేశారు. చిత్తూరు జిల్లా గుడిపాల మండలం వద్ద టాస్క్‌ఫోర్స్, ఇంటెలిజెన్స్, అటవీ అధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడుకు చెందిన మోస్ట్ వాంటెడ్ స్మగ్లర్స్ ఎం. తంజి, సెల్వంలను అరెస్ట్ చేశారునిందితుల దగ్గరి నుంచి 7 ఎర్రచందనం దుంగలు, కారు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో తంజిపై 44కు పైగా కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.
బెంగళూరు, చెన్నై స్మగ్లర్లతో సంబంధాలపై ఈ దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ బృం దాన్ని హెడ్ ఎల్. సుబ్బారాయుడు అభిన ందించారు. ఈ స్మగ్లర్లపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## నేడు జాతీయ క్రీడాదినోత్సవం

**కర్నూలు స్పోర్ట్స్:** జాతీయ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యానచంద్ జయంతి రోజున జాతీయ క్రీడా దినోత్సవాలను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో క్రీడాప్రతినిధులు, క్రీడాకారులు, హాకీ అసోసియేషన ప్రతినిధులు హాకీ మాంత్రికుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏడాది జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి, ఏషియన, ప్రపంచ స్థాయి ఒలంపిక్ పోటీల్లో హాజరైన జిల్లా క్రీడాకారులకు ట్రాక్ షూట్, మెమెంటో, ప్రశంసాపత్రంతో క్రీడాకారులను అధికారులు సత్కరించనున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం శాప్ ఆధ్వర్యంలో 12 క్రీడాంశములతో తిరుపతిలో రాష్ట్ర స్థాయి అమరావతి చాంపియనషి?ప-2026 పోటీలు నిర్వహిస్తున్నారు. అన్ని జిల్లాల విజేతలను ప్రభుత్వం నగదు ప్రోత్సాహం, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేస్తారనీ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భి.భూపతిరావు తెలిపారు. జిల్లా నుండి 300 మంది క్రీడాకారులు, డీఎసఏ కోచలు, వ్యాయామ ఉపాధ్యా యులు ఈ నెల 31 వరకు తిరుపతిలో క్రీడల్లో హాజరయ్యారు. బాలబాలికలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, హ్యాండ్‌బాల్, పికిల్‌బాల్, కరాటే, మార్షల్ ఆర్ట్స్ పోటీలు నిర్వహించారు.

## స్థానిక ఎన్నికలకు జనసేన సన్నద్ధం

**అమరావతి :** స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సన్నద్ధమవుతోంది. ఈక్రమంలోనే విధివిధానాల రూపకల్పనపై 14 మంది సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలపై తొలి సమావేశం ఈరోజు (శుక్రవారం) మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో జరిగింది. ఆయా జిల్లాల వారీగా బలాబలాలు, పోటీ చేసే స్థానాలపై ఈ సమావేశంలో అగ్రనేతలు చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.ఈ ఎన్నికల్లో కూటమి పొత్తుధర్మం పాటిస్తాం: మంత్రి కందుల దుర్గేశ్‌ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలపై ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2021లో జరిగిన స్థానిక ఎన్నికల్లో ముందుకొచ్చిన జనసైనికులు, వీరమహిళలు ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ఈ ఎన్నికల్లో కూటమి పార్టీల పొత్తుధర్మం పాటిస్తామని వ్యాఖ్యానించారు.స్థానిక ఎన్నికలపై కీలక అంశాలపై చర్చించామని మంత్రి తెలిపారు. యూత్‌ను లీడర్ షిప్ దిశగా తీసుకెళ్లేలా నిర్ణ యించామని అన్నారు. ఈ ఎన్నికలపై 25 పార్లమెంట్‌లకు ప్రాతినిధ్యం అప్పగిస్తారని వెల్లడించారు. సెప్టెంబరు నెల అంతా పార్టీ బలోపేతం, నాయకత్వం బలంగా ఉండేలా చూసుకుంటామని చెప్పుకొచ్చారు. స్థానికంగా ఉండే పరిస్థితుల ఆధారంగా పోటీ చేయడంపై దృష్టిపెడతామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల్లో జనసేన ఎక్కడ పోటీ చేయాలనే విషయాలపై ఆత్మీయ సమావేశంలో చర్చించామనిబాలశౌరి తెలిపారు.

# ల్యాండింగ్ సమయంలో పేలిన విమానం టైర్ ప్రయాణికులంతా క్షేమం

**రాయ్‌పూర్:** అలయన్స్ ఎయిర్ విమానం ల్యాండింగ్ సమయంలో దాని టైర్ పేలింది. దీంతో అందులోని ప్రయాణికులు భయాందోళన చెందారు. అయితే వారంతా సురక్షితంగా బయటపడ్డారు. తర్వాత ప్రయాణం కోసం ఆ విమానాన్ని రద్దు చేసినట్లు ఆ విమానయాన సంస్థ ప్రకటించింది. ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. అలియన్స్ ఎయిర్‌కు చెందిన 9×613 విమానం శుక్రవారం ఉదయం 11 గంటలకు ఢిల్లీ నుంచి బిలాస్‌పూర్ చేరుకున్నది. అయితే అక్కడి ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఆ విమానం టైర్ బరస్ట్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ విమానంలోని ప్రయాణికులు భయాందోళన చెందారు.



కాగా, ఆ విమానంలోని 37 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బందితో సహా మొత్తం 41 మంది క్షేమంగా ఉన్నట్లు అలయన్స్ ఎయిర్ అధికారి తెలిపారు. ల్యాండింగ్ సమయంలో విమానం ఎడమ వైపు టైర్ పంక్చర్ అయ్యిందని చెప్పారు. ఈ సంఘటన తర్వాత ప్రయాణికులు, సిబ్బందిని రన్‌వే నుంచి సురక్షితంగా బయటకు తీసుకువచ్చి టెర్మినల్ భవనానికి తరలించినట్లు వివరించారు. మరోవైపు ఈ సంఘటన నేపథ్యంలో బిలాస్‌పూర్ నుంచి ఆ విమానం తదుపరి ప్రయాణానికి సంబంధించిన షెడ్యూల్‌ను రద్దు చేసినట్లు అలయన్స్ ఎయిర్ అధికారి తెలిపారు. అయితే పౌర విమానయాన డైరెక్టోరెట్ జనరల్ (డీజీసీఏ) ఈ సంఘటనపై నివేదికను కోరడంతో పాటు దర్యాప్తునకు ఆదేశించింది.

# మా తండ్రిని చంపేందుకు ప్రయత్నిస్తున్నారు ఇమ్రాన్ ఖాన్ తనయుల ఆరోపణ





**పాకిస్తాన్** తండ్రి, పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను చంపేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన తనయులు ఆరోపించారు. తాజాగా ఇమ్రాన్ ఖాన్ కొడుకులు సులైమాన్ ఖాన్, కాసిం ఖాన్‌లు బ్రిటన్‌లో ఒక మీడియా సంస్థతో మాట్లాడారు. ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం పాకిస్తాన్‌లోని జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. ఆయన కొడుకులు ఇద్దరూ ఇంగ్లండ్‌లో ఉంటున్నారు. ఇంగ్లండ్-పాక్ మధ్య టెస్టు మ్యాచ్ జరగాల్సి ఉంది. పాక్ మాజీ ప్రధాని అయిన ఇమ్రాన్.. క్రికెటర్ అనే సంగతి తెలిసిందే. ఆయన గతంలో పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైకేల్ ఏథర్టన్‌తో ఇమ్రాన్ కొడుకులు ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ తండ్రి ఇమ్రాన్ ఖాన్‌కు సంబంధించిన విషయాలు వెల్లడించారు. తమ తండ్రిని హత్య చేసేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వారు ఆరోపించారు. తాము పాకిస్తాన్ వెళ్లేందుకు అనుమతివ్వకుండా ఆ దేశం తమ వీసాలను నిరాకరిస్తోందన్నారు. సాంకేతిక కారణాలు చూపి, తమను పాక్ అడ్డుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# కర్ణాటక మంత్రి బీ నాగేంద్ర రాజీనామా కన్నీళ్లతో ప్రకటన

**బెంగళూరు:** కర్ణాటక మంత్రి బీ నాగేంద్ర రాజీనామా చేశారు. అవినీతి ఆరోపణల కారణంగా రెండోసారి మంత్రివర్గం నుంచి తప్పుకున్నారు. శుక్రవారం తన రాజీనామాను ప్రకటించేటప్పుడు భావోద్వేగానికి లోనైన ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. బీజేపీ తనపై అసత్యాలు ప్రచారం చేస్తున్నదని బీ నాగేంద్ర ఆరోపించారు. 'నాకు రాజ్యాంగంపై నమ్మకం ఉంది. నాపై వచ్చిన ఆరోపణలపై అసెంబ్లీలో చర్చించాలని బీజేపీని అనేకసార్లు మేం కోరాము. కానీ వారు అందుకు ముందుకు రాలేదు. 'మనుస్మృతిని రద్దాలని' బీజేపీ కోరుకుంటోంది. ఆ పార్టీకి 'గిరిజన వ్యతిరేక వైఖరి' ఉన్నది' అని మీడియాతో ఆయన అన్నారు. కాగా, ఎస్టీ వర్గానికి చెందిన కాంగ్రెస్ నేత బీ నాగేంద్ర తొలుత సీఎం సిద్ధరామయ్య ప్రభుత్వంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. అయితే కర్ణాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్ తెగల అభివృద్ధి సంస్థలో రూ. 89 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. 2024 మే నెలలో ఆ సంస్థ అకౌంట్స్ ఆఫీసర్ చంద్రశేఖరన్ ఆత్మహత్య చేసుకున్నారు. అనధికార నిధుల బదిలీ గురించి సూసైడ్ నోట్‌లో ఆయన పేర్కొనడంతో ఈ అవినీతి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత జరిగిన విచారణలో వాల్మీకి షెడ్యూల్ తెగల అభివృద్ధి సంస్థ బ్యాంక్ ఖాతాల నుంచి భారీ మొత్తంలో నిధులు ఇతర ఖాతాలకు బదిలీ అయినట్లు తేలింది. దీంతో ఆ రాష్ట్రంలోని ప్రతిపక్ష బీజేపీ ఈ అంశాన్ని టార్గెట్ చేసింది. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య మంత్రివర్గంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన బీ నాగేంద్ర, 2024 జూన్‌లో తొలిసారి మంత్రి పదవికి రాజీనామా చేశారు. మరోవైపు డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆగస్ట్ 3న జరిగిన మంత్రి వర్గ విస్తరణలో బీ నాగేంద్రను తిరిగి కేబినెట్‌లోకి తీసుకున్నారు. ప్రణాళికా, గణాంక శాఖల బాధ్యతలను ఆయనకు అప్పగించారు. అయితే వాల్మీకి షెడ్యూల్ తెగల అభివృద్ధి సంస్థలో జరిగిన స్కామ్ గురించి బీజేపీ మళ్లీ పోరుబాట పట్టింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను బయటపెట్టేందుకు సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు రాయచూర్ నుంచి బళ్లారి వరకు 10 రోజుల పాదయాత్రను ఆ పార్టీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మంత్రి బీ నాగేంద్ర అనూహ్యంగా శుక్రవారం రెండోసారి మంత్రివర్గం నుంచి తప్పుకున్నారు.





# నేపాల్‌లో మంటగలిసిన మానవత్వం వరద మృతురాలిని బయటకులాగి చెవి కమ్మలు కొట్టేసి



**నేపాల్:** ఆకస్మిక వరదలో ప్రాణాలు కోల్పోయిన వారి గురించిన సమాచారం అందరి గుండెనూ బరువెక్కేలా చేస్తోంది. నేపాల్‌లో వరద బాధితులు కోలుకోవాలని, వీలైనంత మంది ప్రాణాలతో బయటపడాలని అందరూ కోరుకుంటున్నారు. ఇలాంటి విషాద సమయంలో మానవత్వం చూపాల్సిన కొందరు.. ఆ మానవత్వానికే మచ్చగా నిలిచారు. వరదల్లో మరణించిన ఒక మహిళ మృతదేహాన్ని జుట్టుతో లాగి, ఆమె చెవి కమ్మలు తీసుకున్నారు. ఇద్దరు వ్యక్తులు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఈ ఘటన నేపాల్‌లోని నారాయణి నది ప్రాంతంలో జరిగింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో పోలీసులు స్పందించారు. నిందితులు ఇద్దరినీ అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలివి. బుధవారం నేపాల్‌లో సంభవించిన వరదల్లో పలువురు గల్లంతైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అనేక మృతదేహాలు ఇతర ప్రాంతాలకూ కొట్టుకుపోయాయి.

తాజాగా నారాయణి నదిలోకి పలు మృతదేహాలు కొట్టు కువచ్చాయి. వాటిలో ఒక మహిళ మృతదేహం కూడా ఉంది.

# మరాఠా రిజర్వేషన్ కోరుతూ మనోజ్ జరాంగే నిరాహారదీక్ష శనివారం నుంచి ప్రారంభం

మహారాష్ట్రంలో మరాఠా రిజర్వేషన్ డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. ఇప్పుడీ అంశం మరోసారి తెరపైకి రానుంది. దీనికి కారణం మహారాష్ట్రలోని మరాఠా సమాజ్ లీడర్ మనోజ్ జరాంగే పాటిల్. రాష్ట్రంలో మరాఠా రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ ఆయన శనివారం నుంచి నిరాహార దీక్ష ప్రారంభించనున్నారు. దీనిపై శుక్రవారం ఆయన ప్రకటన చేశారు. జల్నా జిల్లాలోని అతర్వాలి సారాతి అనే తన స్వగ్రామంలోనే మనోజ్ ఈ నిరాహార దీక్ష ప్రారంభి ంచబోతున్నట్లు వెల్లడించారు. ముంబై వచ్చి, అక్కడే దీక్ష చేస్తానని ఆయన గతంలో వెల్లడించారు. అయితే, ఇప్పుడు తన ఊరి నుంచే దీక్ష ప్రారంభిస్తానని చెప్పారు. శనివారం ఉదయం 9.00 గంటల నుంచి ఈ దీక్ష ప్రారంభమవుతుందన్నారు. ప్రస్తుతం మరాఠా రిజర్వేషన్ అంశంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని, తమ డిమాండ్లు నెరవేరకపోతే ఉద్యమం ముంబైకి చేరుతుందని హెచ్చరిం చారు. గత బుధవారం మనోజ్ మీడియాతో మాటాడుతూ.. తాను ముంబైలో దీక్ష చేస్తే 80 లక్షల నుంచి 90 లక్షల మంది యువత దీక్షకు హాజరవుతారన్నారు. అంతేకాదు.. రైళ్లను ఆపేస్తామని, చివరకు విమానాల్ని కూడా ఎగరనీయమని హెచ్చరించారు. ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అయితే, తనకు ముంబైలో దీక్ష చేయాలన్న ఆసక్తి లేదన్నారు. మరాఠా తెగకు చెందిన వారు మాత్రం తన ఆందోళనకు సిద్ధంగా ఉండాలని, అవసరమైతే ముంబై వరకు మార్చ్ నిర్వహిస్తామన్నారు. మరోవైపు కున్బి తెగ వారికి కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని, వారి సంఖ్యను తగ్గించేందుకుని ఆరోపించారు. తాము చట్టాన్ని అనుసరిస్తామని, కానీ, అవసరమైతే ముంబై వస్తామని, తమను ఎవరూ ఆపలేరని మనోజ్ వ్యాఖ్యానించారు.




**నెతన్యాహును నరకానికి పంపిస్తాం ట్రంప్**
**కొడుకును చంపాలనుకోలేదు ఇరాన్ ప్రకటన**

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం మళ్లీ తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ఇరాన్ ఘాటు హెచ్చరిక జారీ చేసింది. తాము నెతన్యాహును నరకానికి పంపుతాం అని హెచ్చరించింది. ఇదే సమయంలో ఇకపై తమ యుద్ధం కొత్త విధానంలో ఉంటుందని ఇరాన్ తెలిపింది
తమ నౌకా మార్గాన్ని బ్లాక్ చేసిన అమెరికాకు కూడా ఇరాన్ వార్నింగ్ ఇచ్చింది. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటరీ మేజర్ జనరల్ మోషెన్ రెజాయే తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరాన్, అమెరికాలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కుమారుడు బ్యారోన్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్రయత్నించారు అంటూ నేరుగా ట్రంప్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. తాము అలాంటి ప్రయత్నాలు చేయలేదన్నారు. ఇదంతా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇచ్చిన తప్పుడు సమాచారం అన్నారు. అయితే, తాము నెతన్యాహును నరకానికి పంపుతాం అని హెచ్చరించారు. నెతన్యాహు తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలు జియోనిస్ట్ పాలనకు ముగింపు పలకబోతుందనే విషయాన్ని తాము నిరూపిస్తామని వివరించారు.

# నెతన్యాహును నరకానికి పంపిస్తాం ట్రంప్ కొడుకును చంపాలనుకోలేదు ఇరాన్ ప్రకటన


ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం మళ్లీ తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ఇరాన్ ఘాటు హెచ్చరిక జారీ చేసింది. తాము నెతన్యాహును నరకానికి పంపుతాం అని హెచ్చరించింది. ఇదే సమయంలో ఇకపై తమ యుద్ధం కొత్త విధానంలో ఉంటుందని ఇరాన్ తెలిపింది.
తమ నౌకా మార్గాన్ని బ్లాక్ చేసిన అమెరికాకు కూడా ఇరాన్ వార్నింగ్ ఇచ్చింది. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటరీ మేజర్ జనరల్ మోషెన్ రెజాయే తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరాన్, అమెరికాలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కుమారుడు బ్యారోన్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్రయత్నించారు అంటూ నేరుగా ట్రంప్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. తాము అలాంటి ప్రయత్నాలు చేయలేదన్నారు. ఇదంతా ఇజ్రాయెల్ ప్రధాని



బెంజమిన్ నెతన్యాహు ఇచ్చిన తప్పుడు సమాచా రం అన్నారు. అయితే, తాము నెతన్యాహును నరకానికి పంపుతాం అని హెచ్చరించారు. నెతన్యాహు తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలు జియోనిస్ట్ పాలనకు ముగింపు పలకబోతుందనే విషయాన్ని తామునిరూపిస్తామని వివరించారు. ట్రంప్ కుమారుడిని చంపాలనుకుంటున్నట్లు నెతన్యాహు తప్పుడు సమాచారం ఇవ్వడం ద్వారా ట్రంప్‌ను ఆందోళనకు గురయ్యేలా చేశారని, దీంతో ట్రంప్ ఒక ఫుడ్ ట్రక్ వర్కర్‌లాగా మారాల్సి వచ్చిందని మోషెన్ వ్యాఖ్యానించారు.


# సైబర్ మోసాలకు తన బ్యాంకు ఖాతా వినియోగించినట్లు తెలుసుకుని మహిళ షాక్ ఆందోళనతో ఆత్మహత్య

**ముంబై:** పలు సైబర్ మోసాల కోసం సైబర్ నేరగాళ్లు తన బ్యాంకు ఖాతాను వినియోగించినట్లు తెలుసుకుని ఒక మహిళ షాక్ అయ్యింది. సైబర్ సెల్ పోలీసులు నోటీస్ జారీ చేయడంతో ఆమె ఆందోళన చెందింది. ఈ నేపథ్యంలో ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడింది. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. డొంబివ్లీలోని ఒక ప్రాంతంలో 38 ఏళ్ల దేవిక ఆర్ముగం పండారమ్ నివసిస్తున్నది. ఆగస్ట్ 8న రాజస్థాన్‌లోని చురు సైబర్ సెల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ అధికారులు ఆమె ఇంటికి చేరుకున్నారు. ఆన్‌లైన్ మోసాల కోసం ఆమెకు చెందిన 'బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర' ఖాతాను వినియోగించినట్లు ఆరోపించారు. దీనిపై నమోదైన కేసులో విచారణకు హాజరు కావాలని ఆమెకు నోటీస్ జారీ చేశారు. కాగా, ఇది తెలుసుకుని దేవిక షాక్ అయ్యింది. మరింత స్పష్టత కోసం థానే పోలీస్ కమిషనరేట్‌లోని సైబర్ క్రైమ్ విభాగాన్ని ఆమె సంప్రదించింది. అయితే రాజస్థాన్‌తో పాటు గుజరాత్, హర్యానా, బీహార్, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు వంటి అనేక రాష్ట్రాల్లో కూడా ఆమె బ్యాంకు ఖాతా వినియోగంపై పలు సైబర్ మోసం కేసులు నమోదయ్యాయని కమిషనరేట్ అధికారులు తెలిపారు. మరోవైపు ఈ విషయం తెలిసి దేవిక మరింత ఆందోళన చెందింది. పోలీస్ విచారణ కోసం పలు రాష్ట్రాలకు వెళ్లాల్సి వస్తుందన్న భయంతో ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడింది. ఆగస్ట్ 26న సాయంత్రం 4 గంటల సమయంలో బ్లేడ్‌తో తన మణికట్టు, గొంతు కోసుకున్నది. గమనించిన బంధువులు తొలుత ప్రైవేట్ ఆసుపత్రికి ఆమెను తరలించారు. శాస్త్రి నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయడంతో అక్కడకు తీసుకెళ్లారు. అయితే అప్పటికే దేవిక మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# వరదలో చుట్టూ మొత్తం కొట్టుకుపోతున్నా తట్టుకుని నిలబడ్డ ఆ ఒక్క ఇల్లు

నేపాల్ వరదలకు సంబంధించిన అనేక దృశ్యాలు గుండె బరువెక్కేలా చేస్తున్నాయి. వీటికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారి, నెటిజన్లను షాక్‌కు గురి చేస్తున్నాయి. తాజాగా మరో ఆసక్తికర వీడియో బయటపడింది. వరద కారణంగా చుట్టూ అంతా కొట్టుకుపోతున్నా.. ఒక్క ఇల్లు మాత్రం మధ్యలో తట్టుకుని నిలబడింది. ఆ ఇంట్లోని వారు కూడా అటు నిస్సహాయంగా.. ఇటు ధైర్యంగా నిలబడి సాయం కోసం ఎదురు చూశారు. ప్రాణాలు తీసే అంత వరదలోనూ ఇంటిపై నిలబడి గుండె ధైర్యాన్ని చాటుకున్నారు. నేపాల్‌లో బుధవారం ఉదయం ఆకస్మిక వరద సంభవించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అనేక మంది గల్లంతు కాగా, ఊర్లకు ఊర్లే కొట్టుకుపోయాయి. ఈ వరదలో ఒక ఊరిలో మాత్రం ఒక ఇల్లు అలాగే ఉంది. ఈ ప్రదేశం ఎక్కడో, ఈ ఘటన ఎప్పుడు జరిగిందో కచ్చితంగా తెలియదు. కానీ, వీడియో ప్రకారం.. నేపాల్‌లో ఒక ఊరిని భారీ వరద ముంచెత్తింది. దీంతో అనేక ఇండ్లు, వాహనాలు వంటివి కొట్టుకుపోసాగాయి.



అందులో చిక్కుకున్న వారిని రక్షించడం కూడా సాధ్యం కానంత వేగంగా, భారీ ఎత్తున వరద ముంచెత్తింది. ఈ వరదలో చుట్టూ అన్ని ఇండ్లూ కొట్టుకుపోతున్నా ఒక్క ఇల్లు మాత్రం అలాగే నిలబడి ఉంది. పైగా ఆ ఇంటిలోని వారు డాబా పైకి ఎక్కి సాయం కోసం చూస్తూ ఉన్నారు. వారి కళ్లముందే అంత వరద వస్తున్నా నిలబడి ధైర్యంగా ఆ పరిస్థితిని దాటారు. అక్కడికి దూరంగా ఉన్నవారు ఈ దృశ్యాన్ని వీడియో తీశారు. తర్వాత ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక, ఆ ఇంట్లోని వారు కూడా సురక్షితంగా బయటపడ్డారు. మరోవైపు.. ఇంత వరద ప్రవాహాన్ని తట్టుకునేలా ఇల్లు కట్టిన బిల్డర్‌కు 'నేపాల్ రత్న మాన్ పాదావి' అనే అవార్డు నెటిజన్లు కోరుతు న్నారు. ఎందుకంటే అన్ని ఇండ్లూ కొట్టుకుపోతున్నా.. ఆ ఇల్లు మాత్రం ఇంకా అలాగే, చెక్కు చెదరకుండా ఉంది. కచ్చితంగా ఇది గొప్ప నిర్మాణంగానే చెప్పాలి. ఇక.. ఈ వరదల్లో వందలాది మం ది గల్లంతయ్యారు. ఇప్పటికే 547 మంది కిపైగా మరణించినట్లు సమాచారం. మరో 1,500 మందికి సంబంధించిన సమాచారం తెలియరాలేదు. ఇందులో ఇండియన్స్ 320 మంది వరకు ఉన్నారు. ఈ భయం కర వరద అక్కడి వారిని దిగ్భ్రాంతికి గురి చేసింది. వేగంగా, ఉవ్వెత్తున ఎగసిపడుతూ దూసుకొ చ్చిన వరదను చాలా మంది ఎదుర్కోలేకపోయారు. దీంతో భారీ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది.

# గొప్పవాళ్లంతా సింగిల్సే ప్రతి సక్సెస్‌ఫుల్ వ్యక్తి
## వెనుక మహిళ ఉండదు ఆర్జీవీ సంచలన పోస్ట్



టాలీవుడ్‌లో కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే దర్శకుడు రాంగోపాల్ వర్మ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. నిత్యం ఏదో ఒక అంశంపై తనదైన శైలిలో స్పందించే ఆర్జీవీ.. తాజాగా సింగిల్స్ గురించి చేసిన వ్యాఖ్యలు నెటిజన్ల మధ్య ఆసక్తికర చర్చకు దారితీశాయి. సాధారణంగా ప్రతి విజయవంతమైన పురుషుడి వెనుక ఒక మహిళ ఉంటుంది అనే మాటను తరచూ వింటుంటాం. అయితే ఈ మాటతో తాను ఏకీభవించనన్నట్లుగా ఆర్జీవీ తన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. దేశంలో, ప్రపంచంలో గొప్ప విజయాలు సాధించిన అనేక మంది ప్రముఖులు సింగిల్స్‌గా ఉన్నారంటూ ఆసక్తికరమైన పేర్లను ప్రస్తావించారు.

ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, టాటా, బాటా, ఏపీజే అబ్దుల్ కలాం, సల్మాన్ ఖాన్, రాహుల్, యోగి, బాబా రాందేవ్ వంటి ప్రముఖులను ఉదాహరణగా చెబుతూ.. ప్రతి సక్సెస్‌ఫుల్ పురుషుడి వెనుక మహిళ ఉండాల్సిన అవసరం లేదు. గొప్పవాళ్లు సింగిల్స్‌గా కూడా గొప్ప విజయాలు సాధించగలరు అనే అర్థంలో ఆర్జీవీ వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ పోస్ట్ క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కొందరు ఆర్జీవీ అభిప్రాయంతో ఏకీభవిస్తుండగా, మరికొందరు మాత్రం ఆయన వ్యాఖ్యలను సరదాగా తీసుకుంటూ సెటైర్లు వేస్తున్నారు. “ఈ గొప్పవాళ్ల జాబితాలో మీరు ఎక్కడ ఉన్నారు?” అంటూ కొందరు నెటిజన్లు ఆర్జీవీని ఫన్నీగా ప్రశ్నిస్తున్నారు. ఇంకొందరు ఆయనపై తమదైన శైలిలో కామెంట్లు చేస్తున్నారు.

ఏది ఏమైనా.. ఎప్పటిలాగే ఆర్జీవీ చేసిన ఒక్క పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకే కారణమైంది. సింగిల్‌గా ఉండటం, వివాహం చేసుకోవడం వ్యక్తిగత ఎంపిక అని.. విజయానికి వాటితో సంబంధం లేదని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతుండగా, మరికొందరు మాత్రం “ప్రతి విజయానికి వెనుక కుటుంబం, స్నేహితులు, సహచరుల మద్దతు కూడా కీలకమే” అంటూ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

మొత్తానికి తన వివా దాస్పద, విభిన్న ఆలోచనలతో మరోసారి నెటిజన్లను చర్చకు లాగిన రాంగోపాల్ వర్మ.. ఈసారి “సింగిల్సే గ్రేట్” అంటూ చేసిన కామెంట్లతో వార్తల్లో నిలిచారు.

# అక్కినేని నాగార్జున బర్త్‌డే స్పెషల్‌కింగ్
## 100 టైటిల్ గ్లింప్స్ అప్‌డేట్



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా ఆయన కెరీర్‌లో వందో మైలురాయిగా నిలుస్తున్న ప్రతిష్టాత్మక ‘కింగ్ 100’ సినిమాకు సంబంధించిన అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. యువ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ చిత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ (డిఎస్‌పి) సంగీతం అందిస్తున్నారు.కొత్త సినిమాలను ఆన్‌లైన్‌లో స్ట్రీమ్ చేయడర్‌నాగార్జున పుట్టినరోజు కానుకగా ఆగస్టు 29 ఉదయం 9 గంటలకు ‘కింగ్ 100’ సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఫాస్టెన్ యువర్ సీట్‌బెల్ట్స్.


.రేపటి నుంచి కింగ్ ఆధిపత్యం మొదలవ్వబోతోంది అంటూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో పంచుకున్న ఈ అనౌన్స్ మెంట్ ప్రస్తుతం అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

# రేస్ 4’లో ఆమిర్ ఖాన్‌ధూమ్ 3
## దర్శకుడితో భారీ యాక్షన్ థ్రిల్లర్



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ చాలా రోజుల తర్వాత కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రముఖ యాక్షన్ ఫ్రాంచైజీ ‘రేస్’ నాలుగో భాగంలో ఆయన నటించనున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.‘రేస్ 4’ 4) స్క్రిప్ట్ ఆమిర్ ఖాన్‌కు బాగా నచ్చడంతో ఆయన ఈ ప్రాజెక్ట్‌ను చేయడానికి నిర్ణయిం చుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఈ చిత్రానికి దర్శకత్వం వహించే బాధ్యతలను ప్రముఖ దర్శకుడు విజయ్ కృష్ణ ఆచర్యకు అప్పగించినట్లు సమాచారం. గతంలో ఆమిర్ ఖాన్, విజయ్ కృష్ణ ఆచర్య కాంబినేషన్‌లో వచ్చిన ‘ధూమ్ 3’ సినిమా భారీ విజయం సాధించిన విషయం తెలిసి ందే. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను విజయ్‌కి ఇవ్వబోతున్నట్లు సమాచా రం. కాగా.. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది

# రాఖీ యాడ్ వివాదం ట్రోలర్స్‌కి
## మరోసారి కౌంటరిచ్చిన కృతి సనన్



రాఖీ పర్వదినం సందర్భంగా ప్రముఖ బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన ఓ ఆభరణాల ప్రకటన సోషల్ మీడియాలో ఇటీవల తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆ యాడ్‌లో కృతి ధరించిన దుస్తులు, అలాగే పెంపుడు కుక్కకు రాఖీ కట్టడంపై కొందరు నెటిజన్లు తీవ్ర విమర్శలు గుప్పించారు. అయితే ఈ ట్రోలింగ్‌పై కృతి సనన్ తాజాగా సోషల్ మీడియా వేదికగా మరోసారి గట్టి కౌంటర్ ఇచ్చారు.తన సోదరి నపుర్ సనన్‌తో కలిసి రాఖీ పండుగను జరుపుకున్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న కృతి ఒక పోస్ట్ పెట్టింది. ఈ ఫొటోలో ఇద్దరి చేతులు మాత్రమే కనిపిస్తుండగా, ఇద్దరూ ఒకరికొకరు రాఖీలు కట్టుకుని ఉన్నారు.

(రాఖీ ఫ్యాషన్ కమిటీ ఇంకా సమావేశంలోనే ఉన్నట్లుంది.. కానీ మేం మాత్రం అసలైన విషయాలపైనే దృష్టి పెట్టాం అంటూ) ఆమె రాసుకొచ్చారు. ఈ పోస్టు ద్వారా తన దుస్తులను విమర్శించిన వారికి ఆమె పరోక్షంగా చురకలంటించారు. అంతకుముందు కూడా మహిళల దుస్తుల ఆధారంగా వారి సంస్కృతిని, సంప్రదాయా లను జడ్జ్ చేయడంపై కృతి తీవ్రంగా స్పంది ంచారు. పండుగలలో ముఖ్యం భావోద్వేగాలే తప్ప దుస్తులు కాదని ఆమె స్పష్టం చేశారు.

# నాని ది ప్యారడైజ్ నుంచి క్రేజీ అప్‌డేట్
## యెష నాగుల సాంగ్ వచ్చేది అప్పుడే



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ ‘ది ప్యారడైజ్’ . సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని రెండో సింగిల్ డిజిటల్ లాంచ్‌కు రంగం సిద్ధమైంది. ‘యెష నాగుల’అంటూ సాగే ఈ పాటను రేపు అధికారికంగా విడుదల చేయనుండగా.. దానికి ముందుగా ఈరోజు సాయంత్రం ఈ సాంగ్‌ను అనిరుధ్ కన్సర్ట్‌లో పాడబోతున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ పాటకు శ్యామ్ లిరిక్స్ అందించగా.. జంగి రెడ్డి, సందీప్ కుమార్ ఆలపించారు. అలాగే సందీప్ మాస్టర్ ఈ పాటకు కొరియోగ్రఫీ చేయడం విశేషం.

ఇదిలా ఉంటే, ఈ చిత్రంలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలీ కులకర్ణి, సంపూర్ణేష్ బాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను ప్రపంచవా ృప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా విడుదల చేయ నున్నట్లు మేకర్స్ ఇప్పటికే ఖరారు చేశారు.

# మహిళల పాత్రలు సరిగ్గా లేవు యశ్
## టాక్సిక్ సినిమాపై అన్నామలై విమర్శలు



రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా పాన్ ఇండియా చిత్రం ‘టాక్సిక్’. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమాపై తమిళనాడుకు చెందిన మాజీ బీజేపీ నేత కే. అన్నామలై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో మహిళలను తప్పుగా చిత్రీకరించారని, ఇది యువతపై చెడు ప్రభావం చూపుతుందని ఆయన విమర్శించారు.

కోయంబత్తూరులో జరిగిన ఓ బహిరంగ సభలో అన్నామలై మాట్లాడుతూ సినిమాల ప్రభావం సమాజంపై ఏ విధంగా ఉంటుందో ప్రస్తావించారు. “నిన్న ఓ సినిమా గురించి విన్నాను. అది మొదటి రోజే రూ. 104 కోట్లు వసూలు చేసింది. మనం ఎప్పుడూ మంచి విషయాలు మాట్లాడాలని చూస్తాం, కానీ ఏకంగా సినిమా పేరునే ‘టాక్సిక్’ అని పెట్టుకున్నారు. ఈ చిత్రం మహిళలను తప్పుగా చూపిస్తూనే భారీగా డబ్బు సంపాదిస్తోంది” అని ఆయన మండిపడ్డారు.ఇలాంటి చిత్రాలను విద్యార్థులు, యువత చూస్తే దేశం ఏ దిశగా పయనిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు నగరాల్లో మహిళల భద్రత గురించి చర్చిస్తున్నామని, మరోవైపు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) ఇలాంటి చిత్రాలకు ఎలా అనుమతి ఇస్తోందని ఆయన ప్రశ్నించారు. సినిమాలలో మహిళలను గౌరవించే విధానం ఉండాలని, సర్టిఫికేషన్ విషయంలో సెన్సార్ బోర్డ్ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.భారీ బడ్జెట్‌తో తెరకె క్కిన ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాలో నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హ్యూమా ఖురేషి తదితరులు కీలక పాత్రలు పోషించారు. బుధవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించినప్పటికీ, దీనిలోని అభ్యంతరకర సన్నివేశాలు, హింస మరియు మహిళల చిత్రణపై ప్రస్తుతం సర్వత్ర చర్చ జరుగుతోంది.


# బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం
## ఉత్కంఠగా ది రివాల్యూషనరీస్ ట్రైలర్




బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన విప్లవ వీరుల నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కిన వెబ్ సిరీస్ ‘ది రివాల్యూషనరీస్’. ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ తాజాగా విడుదలైంది. స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గాన్ని కాకుండా, ఆయుధాలు పట్టి పోరాడిన యువ విప్లవకారుల నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఇది తెరకెక్కింది.

సంజీవ్ సన్యాల్ రాసిన ప్రసిద్ధ పుస్త కం ఆధారంగా ‘ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్’ ఫేమ్ ప్రముఖ దర్శకుడు నిఖిల్ అద్వానీ ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాను తెరకెక్కించారు. ఇందులో భువన్ బామ్ (రాష్ బిహారీ బోస్), రోహిత్ సరాఫ్ (సచింద్ర నాథ్ సన్యాల్), ప్రతిభా రంతా (ప్రతిభా లాహిరి), గుర్ఫతే పిర్జాదా (బాఘా జతిన్) ప్రధాన పాత్రల్లో నటించారు. ఉత్కంఠభరిత పోరాట ఘట్టాలతో సాగిన ఈ సిరీస్ ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో లో సెప్టెంబర్ 11 నుంచి స్ట్రీమింగ్ కానుంది. హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో ఇది అందు బాటులోకి రానుంది.


# మొగలిరేకులు నటి శిరీష పెళ్లి నటుడు
## ఆర్జే మహేంద్రతో ఏడడుగులు



తెలుగు బుల్లితెర ప్రేక్షకులకు ‘మొగలిరేకులు’ సీరియల్‌తో సుపరిచితురాలైన నటి శిరీష వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ప్రముఖ నటుడు, ఆర్జే, యాంకర్ మహేంద్ర బొర్రాల అలియాస్ మహితో ఆమె శుక్రవారం ఉదయం ఘనంగా వివాహం చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వీరి పెళ్లి వేడుక సింపుల్‌గా, ఆత్మీయంగా జరిగింది. తన జీవితంలోని ఈ ప్రత్యేక క్షణాలను శిరీష సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. పెళ్లి ఫొటోలను షేర్ చేస్తూ.. “ఎట్టకేలకు మా సీక్రెట్ బయటపడింది.. శాశ్వతమైన బంధానికి ఇది ఆరంభం.. జీవితాంతం ఇలాగే కలిసి సాగాలి” అంటూ భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ నవదంపతుల వెడ్డింగ్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

శిరీష భర్త మహేంద్ర బొర్రాల కూడా బుల్లితెర ప్రేక్షకులకు సుపరిచితుడే. మహి పేరుతో గుర్తింపు తెచ్చుకున్న ఆయన తొలుత రేడియో జాకీగా తన కెరీర్‌ను ప్రారంభించారు. తన ప్రత్యేకమైన గొంతు, మాటతీరుతో మంచి గుర్తింపు సంపాదించిన ఆయన.. ఆ తర్వాత యాంకర్‌గా కూడా పలు కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు ప్రముఖులను ఇంటర్వ్యూ చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం నటన రంగంలోకి అడుగుపెట్టిన మహి.. ‘

# నైజాంలో ఇరుముడి కలెక్షన్ల సునామీ రవితేజ కెరీర్‌లో మరో భారీ హిట్



మాస్ మహారాజా రవితేజ హీరోగా, విలక్షణ దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ‘ఇరుముడి’ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. భిన్నమైన కథాం శంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచి మంచి స్పందన అందుకుంటూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. సినిమాలోని కొన్ని సన్నివేశాలపై వివాదం కొనసాగుతున్నప్పటికీ.. కలెక్షన్ల జోరుపై మాత్రం దాని ప్రభావం ఏమాత్రం కనిపించడం లేదు. ముఖ్యంగా తెలంగాణలోని నైజాం మార్కెట్‌లో ‘ఇరుముడి’ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. తొలి వారంలోనే తెలంగాణ వ్యాప్తంగా రూ.50 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏడు రోజు ల ముగిసేసరికి నైజాం ఏరియాలో సుమారు రూ.26 కోట్లకు పైగా డిస్ట్రిబ్యూటర్ షేర్ వచ్చినట్లు సమాచారం.సాధారణ వర్కింగ్ డే అయిన ఏడో రోజున కూడా తెలంగాణలో దాదాపు రూ.3 కోట్ల మేర వసూళు నమోదు కావడం సినిమాకు ఉన్న క్రేజ్‌ను స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న లాంగ్ వీకెండ్ ‘ఇరుముడి’కి మరింత కలిసొచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆది వారం వరకు అదనంగా భారీ వసూళ్లు రాబట్టే అవకాశం ఉండటంతో, తెలంగాణలో రూ.70 కోట్ల గ్రాస్ మార్కును చేరుకోవడంపై అంచనాలు పెరుగుతున్నాయి. ‘ధమాకా’ తర్వాత రవితేజ కెరీర్‌లో ఈ స్థాయిలో మాస్ రీచ్, కలెక్షన్ల జోరు కనిపిస్తున్న చిత్రం ‘ఇరుముడి’ అని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. రవితేజ ఎనర్జీ, ప్రియా భవానీ శంకర్, బేబీ నక్షత్ర నటనతో పాటు శివ నిర్వాణ దర్శకత్వం సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.